జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | మంగళవారం 6 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 74 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

## క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో

# సినీ ఫక్కీలో చోరీ






షట్టర్ పగులగొట్టి రూ.2 కోట్ల సొత్తుతో క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో సినీ ఫక్కీలో చోరీ...

షట్టర్ పగులగొట్టి రూ.2 కోట్ల సొత్తుతో పరార్

సీసీ కెమెరాల్లో 7 మంది

దుండగులు...అంతరాష్ట్ర ముఠాపై అనుమానం

మేడిపల్లిలో కలకలం..ప్రత్యేక బృందాలతో పోలీసుల వేట

## ప్రజలకు సమాచారం లేకుండానే అభివృద్ధి పనులకు శ్రీకారం..




**కనీసం కాలనీవాసులకు ముందస్తు సమాచారం ఎక్కడ.....?**

**శంకుస్థాపనలకే ప్రజాప్రతినిధులు పరిమితమా...?**

**శామీర్ పేట్, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న శంకుస్థాపనలపై ఇప్పుడు ప్రజల్లో చర్చ మొదలైంది. ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడం స్వాగతించదగ్గ విషయమే అయినా.. వాటి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కనీస సమాచారం కూడా ప్రజలకు, స్థానిక కాలనీవాసులకు, విలేకరులకు ఇవ్వకపోవడం ఎందుకన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## సంక్షేమానికి స్మార్ట్ అడుగు.. ప్రజలకు మరింత భరోసా!

- ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ సేవలు అందేలా స్మార్ట్ విధానం
- బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు....
- నేటి ప్రజా పాలనలో అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత
- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కృషి



## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ 8వ సాధారణ సమావేశం




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ 8వ సాధారణ సమావేశం సీఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సీఎం స కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖల అధిపతులు పాల్గొన్నారు.సమావేశంలో మున్సిపల్ మౌలిక వసతులు,రహదారులు, చెరువుల అభివృద్ధి,పౌర సేవలు తదితర అంశాలకు సంబంధించిన పలు ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదించారు. సమావేశంలో పరిశీలించి ఆమోదించిన ముఖ్యమైన ప్రతిపాదనలు: ఎస్ ఎన్ డి పి బాక్స్ డ్రెయిన్ పనులు: కూకట్‌పల్లి జోన్ పరిధిలో ట్రెండ్జ్ జూనియర్ నుంచి వాషిణవి ఫ్రైడ్ అపార్ట్‌మెంట్ వరకు, ఇప్పటికే ఉన్న బాక్స్ డ్రెయిన్‌కు అనుసంధానిస్తూ మిగిలిన బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టేందుకు ?5.95 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదన

# సంక్షేమానికి స్మార్ట్ అడుగు.. ప్రజలకు మరింత భరోసా!

**ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ సేవలు అందేలా స్మార్ట్ విధానం**

**బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు....**

**నేటి ప్రజా పాలనలో అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత**

**ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కృషి**





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 5 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కార్డులను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులతో పేద ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలోని శాస్త గార్డెన్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది అన్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

**ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. ఇప్పుడు గప్పాలు...**

గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని వాళ్లు కూడా ఇప్పుడు గప్పాలు కొడుతున్నారని ఆయన మండిపడ్డారు. నేటి ప్రజా పాలనలో అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ సేవలు అందేలా స్మార్ట్ విధానం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఆర్డీవో వై శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, దారు రాఘవేందర్, ఇందూరి శ్రీనివాస్, వత్య రామదాసు, దొంతరమోని భార్గవి రాజు, ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావణమోని లింగం, మహమ్మద్ గౌస్ పాషా, ఆదిభట్ల, కొంగర డివిజన్ అధ్యక్షులు పల్లె రజనీకాంత్ గౌడ్, చెనమోని రమేష్ ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, రేషన్ కార్డ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం,

**ప్రజావాణిలో 26 వినతులను స్వీకరించిన ఎంఎంసీ కమిషనర్**

**ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు**

**ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన సేవలందించడమే లక్ష్యంలి**

**ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి, కమిషనర్**



**ఉప్పల్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి** :మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను ఆలకించారు. ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

శాఖల వారీగా అందిన దరఖాస్తులు:
టౌన్ ప్లానింగ్ - 20
పారిశుద్ధ్య విభాగం -- 3
ఇంజినీరింగ్ -- 2
ఎఫ్ఏ సెక్షన్ -- 1
మొత్తం దరఖాస్తులు: 26

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఒక సమర్థవంతమైన వేదిక అని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని బాధ్యత గా పరిశీలించి,సంబంధిత శాఖలు సమన్వయం తో పనిచేస్తూ నిర్ణీత గడువులో సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా, అందిన ఫిర్యాదులపై చర్యల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని సూచించారు.ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన, పౌర కేంద్రిత పాలన మరియు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు.

# చలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి

**ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడాలి**

**రంగారెడ్డి జిల్లా అఖిలపక్ష నాయకులు**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పారిజాత నరసింహరెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ లో అఖిలపక్ష సమావేశం**

**పాల్గొన్న కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పై పోరాడేందుకు సేవ్ డెమోగ్రసీ వీక్' లో భాగంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పారిజాత నరసింహరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శంషాబాద్ లోని కాశిష్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి బోడ సామెల్, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్చార్జీలు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో బీజేపీ కి సంబంధించిన వ్యతిరేక ఓట్లన్నీ తొలగించేందుకు నరేంద్ర మోడీ ఎన్నికల కమిషనర్ కుమ్మక్కై ఎస్ఐఆర్ తీసుకువచ్చి కోట్లాది ఓట్లను తొలగించారన్నారు. దొంగ ఓట్లతో గెలుపొంది నిరంతరం అధికారంలో ఉండాలనే ఉద్దేశంతో బిజెపి నాయకులు కుయుక్తులు పందుతున్నారన్నారు. ఇలాంటి ఘటనలు పూర్తిగా అఖిలపక్షం లో వ్యతిరేకించాలన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ అనేకమార్లు ఓటు చోరీ జరుగుతుందని తెలిపిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని లేకుంటే ప్రభుత్వం భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో తెలిపే నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సమయోత్తమై విజయవంతం చేయాలన్నారు. మంగళవారం జరిగే కలెక్టర్ ముట్టడి కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా 8వ తేదీన తలపెట్టిన రాజభవన్ ముట్టడి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ భీమ్ భరత్, పీసీసీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, సానెం శ్రీనివాస్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, నాయకులు మంగమ్మ శివకుమార్, పుస్తకాల నర్సింగ్ రావు, ఓరుగంటి యాదయ్య, దూడల వెంకటేష్ గౌడ్, దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్‌తో పాటు పలువురు జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**ఉపసర్పంచ్‌పై దాడి ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

**బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ డిమాండ్**

**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని గుంతపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా ఉపసర్పంచ్ కరిమెల నర్సింగ్‌రావుపై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, గ్రామ సర్పంచ్ హేమలత జంగయ్యగౌడ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు.

**కుల వివక్షకు గురిచేస్తున్నారు:**

గుంతపల్లి ఉపసర్పంచ్ కరిమెల నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. తనపై తరచూ కుల ఆధారంగా వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ అధికారిక కార్యక్రమాల్లో ఉపసర్పంచ్‌గా తన స్థానంలో సర్పంచ్ భర్త జంగయ్యగౌడ్‌ను భాగస్వామ్యం చేస్తున్నారని తెలిపారు. గ్రామ సమస్యలపై ప్రశ్నించినందుకు తనపై కక్ష పెంచుకుని, అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభలో వందలాది మంది సమక్షంలో చెప్పుతో కొట్టారని ఆరోపించారు. ఘటనపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.



**రాజ్యాంగంపై దాడి చేసినట్లే:**

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. ఎన్నికైన ప్రజాప్రతినిధిపై దాడి చేయడం అంటే రాజ్యాంగ విలువలపై దాడి చేసినట్లేనని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై దాడి జరగడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. అధికారిక హోదాలో ఉన్న ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే గ్రామంలోని సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్ శివారులో, ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో కుల వివక్ష పేరుతో దళిత ప్రజాప్రతినిధులపై దాడులు జరగడం బాధాకరమన్నారు. ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సర్పంచ్ హేమలత జంగయ్యగౌడ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, వార్డు సభ్యుడు చెరుకూరి అరుణ్, బీఎస్పీ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు చిత్రం కృష్ణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్, కరిమెల శ్రీనివాస్, కరిమెల రవి, బత్తిని దేవేందర్‌గౌడ్, అంతటి నాగరాజుగౌడ్, బాబు, పచ్చల జంగయ్య, శ్రీకాంత్, యంజాల రాంబాబు, చిత్రం బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం

**మల్కాజ్గిరి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకార అరుణ్ పటేల్**






**ఉప్పల్,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి :**ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అధ్యక్షతన ఉప్పల్ యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఘనంగా జరిగింది. మల్కాజి గిరి పార్లమెంట్ నుండి రేవంత్ రెడ్డి ని ఎలా గెలిపించామో రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూడా విజయం సాధించాలని సమావేశంలో చెప్పడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జ్, ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ భవ్య,బొమ్మక్ అజయ్ నాగార్జున,మునీర్ లు హాజరై, యువజన కాంగ్రెస్ బలోపేతం భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నిఖిల్ సాయి సచిన్ కిషోర్, నియోజకవర్గ వివిధ డివిజన్ల అధ్యక్షులు జయంత్ ప్రశాంత్ భాను ఉప్పల్ ప్రశాంత్ వాసు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లో మంచినీటి సమస్య ను పరిష్కరించాలని వినతి పత్రం

**ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్,వాటర్ బోర్డ్ ఎండి సంతోష్ కుమార్ ను కలసిన చిలుకానగర్ డివిజన్ వాసులు**



**ఉప్పల్, అక్టోబర్ 5 ప్రజాజ్యోతి:** చిలకనగర్ డివిజన్లోని చిల్కానగర్,మల్లికార్జున్ నగర్ కాలనీ, న్యూ రామ్ నగర్ కాలనీ,కుమ్మరి కుంట, ఆదర్శనగర్, ఆనంద్ నగర్ కాలనీ, గణేష్ నగర్, బీరప్ప గడ్డ,తదితర ప్రాంతాలలో మంచినీటి కొరత బాగా ఇబ్బందిగా అయింది చెరువులన్నీ ఎండిపోవడంతో బోరుబావిలలో నేటి సమస్య ఏర్పడిందని, 1000 ఫీట్ లు బోరును వేసిన మీరు అందే పరిస్థితి లేదని మంచినీళ్లు కూడా చిలకనగర్ డివిజన్లో మున్సిపల్ వాటర్ ను మూడు నాలుగు రోజులకు ఒకసారి నామమాత్రంగా వదలడంతో కాలనీ ప్రజలకు ఇబ్బందిగా ఉందని ఎండాకాలం రాకముందే నేటి సమస్య ఇంత ఇబ్బందికరంగా ఉంటే ఎండాకాలం లో ఇంకా ఎలాంటి ఇబ్బంది ఉంటుందో అని ఆందోళన చెందుతున్నామనీ కాలనీ ప్రజలు తెలియజేశారు ఈ సందర్భంగా ఉప్పల్ మెట్రో వాటర్ వర్క్స్ ఎండి సంతోష్ కుమార్ కు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్కు కలిసి సమస్యను వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపల్లి రవీందర్ ముదిరాజ్, విట్టల్ ముదిరాజ్, మాస శేఖర్, నిమ్మగంటి యాదగిరి, దూదేకుల సిద్దయ్య, గుర్రాల స్వామి ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, శివకుమార్ ముదిరాజ్, పిట్టల నరేష్ నేత, లెనిన్, శ్రీనివాస్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉమ్మడి చెర్లపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**మారుతి ఎంక్లేవ్‌లో రూ.22 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**నాగార్జున నగర్ రోడ్ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి** :ఉమ్మడి చెర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి ఎంక్లేవ్‌లో స్థానిక ప్రజల సౌకర్యార్థం రూ.22 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, చిన్నారులు, వృద్ధులు,స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్‌ను అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం నాగార్జున నగర్ లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ - ఎల్ఓసి అంశాలపై ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్5, ప్రజా జ్యోతి** : ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) కింద జారీ అయ్యే ఎల్ ఓ సి లకు సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ ని కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన సీఎంఆర్ఎఫ్ -ఎల్ ఓ సి మంజూరు, దరఖాస్తులు, సంబంధిత సమస్యలపై ఎమ్మెల్యే ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ తో చర్చించారు. అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు. ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు కలగకుండా సీఎంఆర్ ఎఫ్ -- ఎల్ ఓ సి ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పంట సంరక్షణలో గ్లోబల్ లీడర్‌గా కోర్టెవా

**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** : కోర్టెవా(ఎన్.వై.ఎస్.ఈ : సీటీఎస్ఈ) తన విత్తన, జన్యుపరమైన వ్యాపార విభజనను పూర్తి చేసి, ప్రపంచస్థాయి పంట సంరక్షణ సంస్థగా కొత్త దశలోకి అడుగుపెట్టినట్లు కోర్టెవా సీఈఓ ల్యాక్ కిస్సామ్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2020-25 మధ్య పంట సంరక్షణ వ్యాపారం ఆదాయాన్ని 1 బిలియన్ డాలర్లకు పైగా పెంచుకోగా, నిర్వహణ మార్జిన్ సుమారు 250 బేసిస్ పాయింట్లు మెరుగు పడిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాబోయే దశాబ్దంలో 5 జీవ ఉత్పత్తులతో పాటు 12 కొత్త క్రియాశీలక రసాయనాలను మార్కెట్లోకి తీసుకురావడానికి సిద్ధం అవుతున్నట్లు చెప్పారు. మరింత ఏకాగ్రత, చురుకుదనం, ఆవిష్కరణలతో రైతులకు సురక్షితమైన, సమర్థవంతమైన, స్థిరమైన పరిష్కారాలను అందించడమే లక్ష్యమన్నారు.

# కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తే సహించేది లేదు

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం

తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తే సహించేది లేదని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి హెచ్చరించారు.
తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని పనిచేస్తున్న శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ (ాఫీూ)ల వేతనాలు జిహెచ్ఎంసి నుండి ఎలాంటి కోతలు లేకుండా వేతనాలు కాంట్రాక్టర్ చెల్లిస్తున్నారు. కార్మికులకు కాంట్రాక్టర్ మాత్రం వేతనాలు ఇష్టం వచ్చినట్లు కట్ చేసి ఇవ్వడం దారుణం అన్నారు.రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ఉన్నటువంటి సర్కిల్ లలో కార్మికులకు ఒకే విధంగా ఈఎస్ఐ ,ఈపీఎఫ్ కట్ చేసిన తర్వాత రూ.17174/-లు వేతనాలు ఇచ్చే విధంగా పాత పద్ధతిలో అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కు కోరడం జరిగిందన్నారు.జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ కట్ చేసిన వేతనాలను వెంటనే కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే విధంగా వేతనాలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ అనిల్, చంద్రయ్య, చంద్రమోహన్, వినయ్, శంకరయ్య, కృష్ణ, శ్రీకాంత్, వెంకటేష్, సురేష్, జగదీష్, శాంసన్, రాజు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాంక్షన్ అయిన కమ్యూనిటీ హాల్ పనులను వెంటనే ప్రారంభించండి

రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్




**ఉప్పల్,అక్టోబర్5, ప్రజా జ్యోతి** :బీరప్ప గడ్డ డివిజన్లోని శాంక్షన్ అయిన శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను వెంటనే కాంట్రాక్టర్ల చేత పనులు చేపట్టేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్ సి రమేష్ బాబు కు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కోరడం జరిగింది .బీరప్ప గడ్డ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాళ్లని వారు రమేష్ బాబు తో ప్రత్యక్షంగా సందర్శించి కమ్యూనిటీ హాల్ లకు నిధులు శాంక్షన్ అయి ఆరు నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టలేదని వెంటనే కాంట్రాక్టర్ల తో పనులు మొదలు పెట్టించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎస్సీ రమేష్ బాబు కమ్యూనిటీ హాల్ సందర్శించిన వెంటనే అక్కడి నుండే కాంట్రాక్టర్ల కు ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని వీలైనంత త్వరలో పనులు పూర్తి చేసి కమ్యూనిటీ హాల్లో కాలనీ ప్రజలకు అందుబాటు లోకి తేవాలని ఆదేశించడం జరిగింది కార్యక్రమంలో డి ఈ వెన్నెల గౌడ్,ఏ ఈ రాజ్ కుమార్ శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఓంప్రకాష్ అంజన్న,ప్రభాకర్ రెడ్డి , రవి వర్మ,యాకేష్,గిరి, వారి సభ్యులు పాల్గొన్నారు

# పరమేశ్వర్ రెడ్డిని కలిసిన ఉప్పల్ వైశ్య, బ్రాహ్మణ సంఘాల నాయకులు

శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి



**ఉప్పల్,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి** : ఉప్పల్ నియోజకవర్గంలోని బీరప్పగడ్డ డివిజన్‌లో ఉన్న వైశ్య, బ్రాహ్మణుల శ్మశాన వాటికను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సోమవారం ఉప్పల్‌కు చెందిన వైశ్య, బ్రాహ్మణ సంఘాల నాయకులు మందుముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి, బీరప్పగడ్డ డివిజన్‌లో ఉన్న శ్మశాన వాటిక అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, శ్మశాన వాటిక అభివృద్ధి అంశాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.వైశ్య, బ్రాహ్మణ సమాజాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్కుమల అంజయ్య గుప్తా, బిక్కుమల అశోక్ గుప్తా, బిక్కుమల రమేష్ గుప్తా, మోత్కూరి అరవింద్ శర్మ, బిక్కుమల సుధాకర్ గుప్తా, పాలడుగు సంతోష్ గుప్తా, సముద్రాల నవీన్ గుప్తా, రేణిగుంట కిరణ్ గుప్తా, మా శెట్టి రాఘవేంద్ర గుప్తా, బిక్కుమల సంతోష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, దాల్చా రాకేష్ గుప్తా, బిక్కుమల రాకేష్ గుప్తా, బిక్కుమల హరీష్ గుప్తా, ఉప శంకర్ గుప్తా, బిక్కుమల జగదీష్ గుప్తా, బిక్కుమల రవి గుప్తా, గౌరీశెట్టి శ్రీనివాస గుప్తా, రాజు గుప్తా, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.??

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్‌లో 91 లక్షలతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నూతన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు జిహెచ్ఎంసి, వాటర్ బోర్డు అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. మ్యాక్ క్యాజిల్ అపార్ట్‌మెంట్స్ నుండి జన చైతన్య కాలనీ ఫేజ్-1 (ప్లాట్ నెం. 51, రోడ్ నెం. 4) వరకు 300ఎఎ ఐఖు కూడిన నూతన సీవరేజ్ లైన్ నిర్మాణం. ఈ పైప్‌లైన్ పనులు పూర్తయితే ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, జిహెచ్ఎంసి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలకు 20 మంది ఎంపిక



**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** : అంతర్జాతీయ అహింస దినోత్సవం ముగింపు ఉత్సవాల సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8న ఉదయం 10 గంటలకు అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు-2026ను డా.టి.అంజనీ దేవి, డా.దీపిక, మడిగల విజయభాస్కర్ రెడ్డి, గాజుల అంజయ్య, డా.ఎం.సంగీతారెడ్డి, డా.రవితేజ, డా.ఎం.రాజ్‌కుమార్, డా.పి.అశ్విని రెడ్డి, ఎస్.మధుసూదన్, పి.సుందర్, తరుణ్ కుమార్ మెహతా, ఎడ్ల బాలరాజ్, కుంబర్తి రవీందర్, ఎం.కిరణ్ మై, మిత్ర జాన్ బునియన్, మహమ్మద్ సాహెబ్ రూమి, కె.జోజి రెడ్డి, కె.ప్రపూర్ణ రెడ్డి, జమీల్ రబ్బానిలకు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణ రెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొ.సూర్య ధనుంజయ్, మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు, లయన్ ప్రేమ్ చంద్ జైన్, మేజర్ కె.ఎ.శివప్రసాద్ తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

# శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో 11 నుంచి ప్రత్యేక పూజలు



**ఉప్పల్,అక్టోబర్ 5,ప్రజా జ్యోతి** : ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన దేవాలయం శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 11 నుంచి 20 వరకు ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి కర పత్రాన్ని ఆవిష్కరించారు.ఆలయంలో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రావాల్సిందిగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డిని కమిటీల ప్రతినిధులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిక్కుమల అంజయ్య గుప్తా,బిక్కుమల అశోక్ గుప్తా,బిక్కుమల రమేష్ గుప్తా,మోత్కూరి అరవింద్ శర్మ,బిక్కుమల సుధాకర్ గుప్తా,పాలడుగు సంతోష్ గుప్తాగారు , సముద్రాల నవీన్ గుప్తా, రేణిగుంట కిరణ్ గుప్తా మా శెట్టి రాఘవేంద్ర గుప్తా బిక్కుమల సంతోష్ గుప్తా, శ్రీధర్ గుప్తా,దాల్చా రాకేష్ గుప్తా,

# సొంత గూటికి పోలినేని సంపత్ రావు

ఉప్పల్‌లో బీఆర్ఎస్ పార్టీలోకి పోలినేని సంపత్ రావు చేరిక





**ఉప్పల్,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి** : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బలం చేకూరింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉద్యమకారుడు పోలినేని సంపత్ రావు తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గులాబీ కండువా కప్పి పోలినేని సంపత్ రావును బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భం గా సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయం లో ఉద్యమకారులు పోషించిన పాత్రను గుర్తించి, వారికి అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరిగిందని, ఉద్యమకారుల సంక్షేమం, గౌరవం కోసం గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటం తమ లక్ష్యమని సంపత్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పార్టీతో అనుబంధం ఉన్న నాయకులు, ఉద్యమకారులు తిరిగి బీఆర్ఎస్ కుటుంబంలోకి రావడం సంతోషకరమన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, ఉద్యమకారుడికి తగిన గౌరవం ఉంటుందని తెలిపారు.ఉద్యమ స్ఫూర్తితో.. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా.. బీఆర్ఎస్ కుటుంబం మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

# బి.ఎన్. రెడ్డి నగర్ వాసులకు హౌస్ బిల్డింగ్ పర్మిషన్ల సమస్య పరిష్కరించాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి** : చెర్లపల్లి డివిజన్ పరిధిలోని బి.ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎదుర్కొంటున్న హౌస్ బిల్డింగ్ పర్మిషన్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి యం యం సి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.బి.ఎన్. రెడ్డి నగర్‌లో అనేక సంవత్సరాలుగా నివసిస్తున్న మధ్యతరగతి, సామాన్య కుటుంబాలు తమ సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం, పునర్నిర్మాణం, మరమ్మతులు చేసుకోవడానికి అనుమతులు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.బిల్డింగ్ పర్మిషన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కాలనీలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ విధానంలో వుండే ఈ-మార్కెట్ ప్లేస్ సురక్షితశీ

-ఎస్కీ డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవల్





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ,ఈమార్కెట్ ప్లేస్ (జెమ్) అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు తమకు అవసరమైన వస్తువులు సేవలను పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా, కొనుగోలు చేసేందుకు ఉపయోగించే ఆన్‌లైన్ సేకరణ అంటూ,ఈ విధానం ద్వారా ప్రభుత్వ కొనుగోళ్ల ప్రక్రియను,వేగవంతం,చేయడమే,జెమ్ ప్రధాన ఉద్దేశ్యమని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవల్ అన్నారు. జెమ్ విధానం వలన మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించడంతో పాటుగా చిన్న మధ్య తరహా పరిశ్రమలకు,స్టార్టప్‌లకు అవకాశం కల్పించినట్లవుతుందని ఆయన అన్నారు.ఎస్కీ లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ . మేనేజిమెంట్ టెక్నాలజీ డివిజన్స్ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలను కల్నల్.గ్రేవల్,సోమవారం,5-10 2026న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో మాన్యువల్ విధానాల్లో ఎక్కువ సమయం పట్టే కొనుగోలు ప్రక్రియలకు నూతన పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వ కొనుగోళ్లను జెమ్ డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు వీలు కల్పిస్తుందని అన్నారు.అలాగే, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విజిలెన్సు విభాగంలో కీలకంగా మారాయని, అన్ని ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి టెక్నాలజీ అలవర్చుకోవాలన్నారు.వచ్చే వారం రోజులు వుండే ఈ వివిధ కోర్సులకు దేశంలోని ఎన్నో ప్రాంతాలనుండి విచ్చేసిన వారు హైదరాబాద్ నగర అందాలను, ఇక్కడి చారిత్రక ప్రదేశాలను కూడా చూడాలన్నారు. నగరంలో సుమారు అయిదువందలకు పైగా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లున్నాయని, వందలాది కార్పొరేట్ కంపెనీలున్నాయని,వీలయితే వాటిని కూడా సందర్శించడం మంచిదన్నారు.ఈ వారంలో జరిగే ట్రైనింగ్ కార్యక్రమాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు రెండు వందల మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని కల్నల్ గ్రేవల్ అన్నారు. కార్యక్రమంలో కాలేజ్ చీఫ్ డాక్టర్ పి రాజారావుతో రాజారావుతో పాటుగా వివిధ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీఎల్‌కు ఆసియాడ్ ఆర్చరీ విజేతలు

**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** : ఆసియా క్రీడల్లో 5 స్వర్ణాలు సహా 9 పతకాలు సాధించిన భారత ఆర్చరీ స్టార్లు ఈ నెల 8 నుంచి 18 వరకు హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో జరిగే ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో తలపడనున్నట్లు లీగ్ డైరెక్టర్ అనిల్ కామినేని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి వీరేందర్ సచ్‌దేవాతో కలసి ఆయన మాట్లాడుతూ ఆరు ఫ్రాంచైజీల్లో 48 మంది ఆర్చర్లు పాల్గొంటుండగా, 15 సెకన్ల షాట్ క్లాక్ నిబంధన అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఏపీఎల్‌కు ఆసియా క్రీడల విజయంతో మరింత ఉత్సాహం వచ్చిందని తెలిపారు. పోటీలు సోనీ లివ్, వరల్డ్ ఆర్చరీ టీవీ, ఏఏఐ యూట్యూబ్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతపూర్ లో ప్రత్యేక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయాలి**

ఉప్పల్,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి :ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు రామంతాపూర్‌లో ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని శాంతిభద్రతలు, పోలీస్ వ్యవస్థకు సంబంధించిన పలు అంశాలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు.

సుమారు 3 లక్షల మందికి పైగా జనాభా ఉన్న నేపథ్యం లో ప్రస్తుతం ఉన్న పోలీస్ వ్యవస్థపై అదనపు భారం పడుతోందని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణం గా రామంతాపూర్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం తో పాటు, తగిన సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బందిని కేటాయించాలని కోరారు.అలాగే, ప్రత్యేక పోలీస్ స్టేషన్‌కు శాశ్వత భవనం ఏర్పాటు అయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రామంతాపూర్ వార్డు కార్యాలయంలో తాత్కాలికంగా పోలీస్



స్టేషన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. దీనివల్ల రామంతాపూర్ పరిధిలోని ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ అవుతాయని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇదే సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధి నుంచి పోలీస్ స్టేషన్‌ను విభజించి ఉప్పల్ పరిధికి తీసుకురావడం లో సహకరించినందుకు డీజీపీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం, పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు.ఉప్పల్ నియోజకవర్గంలో జనాభా పెరుగుదల, కొత్త కాలనీ ల విస్తరణ, పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రామంతాపూర్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు, అవసరమైన పోలీస్ సిబ్బంది కేటాయింపు అంశాలపై సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ సందర్భంగా డీజీపీ కూడా ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునే దిశగా సంబంధిత అధికారులతో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు .

# క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో సినీ ఫక్కీలో చోరీ...

**షట్టర్ పగులగొట్టి రూ.2 కోట్ల సొత్తుతో క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో సినీ ఫక్కీలో చోరీ...**

**షట్టర్ పగులగొట్టి రూ.2 కోట్ల సొత్తుతో పరార్**

**సీసీ కెమెరాల్లో 7 మంది దుండగులు...అంతరాష్ట్ర ముఠాపై అనుమానం**

**మేడిపల్లిలో కలకలం..ప్రత్యేక బృందాలతో పోలీసుల వేట**

**మేడిపల్లి(ప్రజా జ్యోతి )** : మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో జరిగిన భారీ చోరీ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సినీ ఫక్కీలో షట్టర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు సుమారు రూ.2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులను అపహరించి పరారయ్యారు.ఈ ఘటన మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనంగా మారింది.సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో దుండగులు షాపు షట్టర్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఉదయం 7 గంటల ప్రాంతంలో బిల్డింగ్ వాచ్‌మన్ షట్టర్ ధ్వంసమైనట్లు గుర్తించి షాపు యాజమాన్యానికి సమాచారం అందించాడు. యాజమాన్యం అక్కడికి చేరుకుని పరిశీలించగా షాపులోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో భారీ చోరీ జరిగినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న వెంటనే ఏసీపీ మోహన్ కుమార్, క్రైమ్ ఏసీపీ గుణశేఖర్, మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డి, ఘట్‌కేసర్ సీఐ బాలస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించి దర్యాప్తును ముమ్మరం చేశారు.

**సీసీ కెమెరాల్లో రికార్డు...**

షాపులోని సీసీ కెమెరాల ఫుటేజీలో మొత్తం ఏడుగురు వ్యక్తులు షట్టర్ పగులగొట్టినట్లు, వారిలో ఒకరు లోపలికి ప్రవేశించి



చోరీకి పాల్పడినట్లు స్పష్టంగా కనిపించినట్లు సమాచారం. నిందితుల కదలికలు, వ్యవహరించిన తీరు పరిశీలించిన పోలీసులు ఇది అంతరాష్ట్ర దొంగల ముఠా పని కావచ్చనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేక బృందాల గాలింపు...**

దుండగులు ఏ మార్గంలో వచ్చారు,ఎంతసేపు షాపులో ఉన్నారు,చోరీ చేసిన సొత్తును ఎలా తరలించారు అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించి నిందితుల జాడ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.చోరీకి గురైన సొత్తు ఖచ్చితమైన విలువ యాజమాన్యం ఫిర్యాదు,దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

మంది దుండగులు...అంతరాష్ట్ర ముఠాపై అనుమానం

– మేడిపల్లిలో కలకలం..ప్రత్యేక బృందాలతో పోలీసుల వేట

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో జరిగిన భారీ చోరీ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సినీ ఫక్కీలో షట్టర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు సుమారు రూ.2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులను అపహరించి పరారయ్యారు.ఈ ఘటన మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనంగా మారింది.సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో దుండగులు షాపు షట్టర్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఉదయం 7 గంటల ప్రాంతంలో బిల్డింగ్ వాచ్‌మన్ షట్టర్ ధ్వంసమైనట్లు గుర్తించి షాపు యాజమాన్యానికి సమాచారం అందించాడు. యాజమాన్యం అక్కడికి చేరుకుని పరిశీలించగా షాపులోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో భారీ చోరీ జరిగినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న వెంటనే ఏసీపీ మోహన్ కుమార్, క్రైమ్ ఏసీపీ గుణశేఖర్, మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డి, ఘట్‌కేసర్ సీఐ బాలస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించి దర్యాప్తును ముమ్మరం చేశారు.

**సీసీ కెమెరాల్లో రికార్డు...**

షాపులోని సీసీ కెమెరాల ఫుటేజీలో మొత్తం ఏడుగురు వ్యక్తులు షట్టర్ పగులగొట్టినట్లు, వారిలో ఒకరు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు స్పష్టంగా కనిపించినట్లు సమాచారం. నిందితుల కదలికలు, వ్యవహరించిన తీరు పరిశీలించిన పోలీసులు ఇది అంతరాష్ట్ర దొంగల ముఠా పని కావచ్చనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేక బృందాల గాలింపు...**

దుండగులు ఏ మార్గంలో వచ్చారు,ఎంతసేపు షాపులో ఉన్నారు,చోరీ చేసిన సొత్తును ఎలా తరలించారు అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించి నిందితుల జాడ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.చోరీకి గురైన సొత్తు ఖచ్చితమైన విలువ యాజమాన్యం ఫిర్యాదు,దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

# అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ మంజూరు చేయాలి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**అక్రిడిటేషన్ కార్డు అందించే ప్రస్తుతం నూతనంగా తీసుకువచ్చిన నియమాలను సవరించి హైదరాబాద్ మహానగర ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కే విరాహత్ అలీ అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ లో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు కె విరాహత్ అలీ ఆధ్వర్యంలో చైర్మన్ ను జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందించారు. ప్రస్తుత సవరణల వల్ల తాము అక్రిడిటేషన్ కార్డులు పొందలేకపోయామని తమ సమస్యను దృష్టిలో పెట్టుకొని నియమాలను సవరించి తమకు కార్డులు అందించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ.... సుప్రసిద్ధ,గుర్తింపు పొందిన వార్తాపత్రికలు, మీడియా సంస్థలతో పనిచేస్తున్న, అనుభవజ్ఞులైన మరియు ఇతర అర్హతలు కలిగిన అనేక మంది పాత్రికేయులకు ప్రస్తుత సంవత్సరానికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడలేదన్నారు. గతంలో అక్రిడేషన్ పొందిన వారు కూడా ప్రస్తుత నియమాలతో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా కార్డులు పొందలేక అవసరం ఉన్న జర్నలిస్టులు గణనీయమైన



ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.పరిపాలనా పురపాలక అధికార పరిధుల పునర్వ్యవస్థీకరణ కారణంగా, ముఖ్యంగా అదే మహానగర ప్రాంతంలో నిరంతరంగా తమ వృత్తిపరమైన విధులను నిర్వర్తిస్తున్న నిజాయితీగల,అనుభవజ్ఞులైన జర్నలిస్టులను అక్రిడిటేషన్ వ్యవస్థ నుండి మినహాయించకూడదని దయచేసి గమనించాలన్నారు.ప్రస్తుత అక్రిడిటేషన్ మార్గదర్శకాలను సమీక్షించి,సంబంధిత నిబంధనలను తగిన విధంగా సడలించాలని ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కూడా తమకు మద్దతు తెలుపుతూ కార్డు రాని వాళ్లకు వాటిని అందించే మార్గాలు పరిశీలించాలని కోరింది అన్నారు. అర్హులైన పాత్రికేయులకు,గత సంవత్సరాలుగా వారు పొందుతున్న వృత్తిపరమైన అక్రిడిటేషన్‌కు అంతరాయం కలగకుండా,అక్రిడిటేషన్ మంజూరును సులభతరం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరామన్నారు.

అనంతరం హైదరాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నగర సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.... అక్రిడిటేషన్ అనేది పాత్రికేయులకు కేవలం ఒక గుర్తింపు కార్డు మాత్రమే కాదు,అది ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాలు,క్షేత్రస్థాయి రిపోర్టింగ్, పనిచేస్తున్న మీడియాకు ప్రభుత్వం అందించే వివిధ సౌకర్యాలను పొందేందుకు వారికి వీలు కల్పిస్తుందన్నారు.అందువల్ల,నిజంగా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్‌ను నిరాకరించడం, వారి వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించే సామర్థ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందన్నారు.ఈ విషయంలో వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని,ప్రభావిత పాత్రికేయుల కేసులను సమీక్షించి, ప్రస్తుత నిబంధనలకు తగిన సవరణలు,స్పష్టీకరణలు ప్రారంభించాలని తాము ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని అభ్యర్థించామన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో జర్నలిస్టులు బాలకృష్ణ,మాజీద్, సుధాకర్,శ్రీనివాస్, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి చర్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** : ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నేషనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రమేష్ అన్నారు. సోమవారం ట్రస్మా, భారతి ఎయిర్‌టెల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'టీచర్స్ అప్రిసియేషన్ అవార్డ్స్–2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ది టీచర్ యాప్ ద్వారా సీపీడీలో ప్రతిభ కనబరిచిన 30 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. అవసరమైతే ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తామని తెలిపారు. ట్రస్మా అధ్యక్షుడు సదుల మధుసూదన్, ఎన్.రమేష్ రావు, పి.రాఘవేంద్ర రెడ్డి ఉపాధ్యాయులు సాంకేతికత, ఏఐ, ఆధునిక



బోధనా పద్ధతులపై నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ఏఐ రీసోర్స్ యూసేజ్ టాప్–10లో జి.శైలజ, వివన్ సాగర్, నీలిమ, సంగీత, వరలక్ష్మి, వాణి, ప్రవిలిక, షాహీన్ బేగం, మౌనిక, ప్రశాంతి నిలిచారు. సోమిరెడ్డి, ప్రణీత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ రావు పాల్గొన్నారు.

# బుద్వేల్‌లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బుద్వేల్ జెడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్' (ఇంకుడు గుంత)ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో జల సంరక్షణలో భాగంగా ఈ హార్వెస్టింగ్ పిట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, స్థానిక నాయకులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 400 మొక్కలు నాటిన ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా



**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** ప్రపంచంలోని ప్రముఖ స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు చెందిన హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ అయిన ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్‌లో 400 మొక్కలను నాటింది. సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమం 'డూ మోర్' లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. తాము నివసించే, పనిచేసే సమాజాలకు తిరిగి సేవ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.తమ అంతర్జాతీయ వాలంటీర్ భాగస్వామి ఆన్‌హ్యాండ్ సహకారంతో, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సమన్వయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియాకు చెందిన దాదాపు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయంలో కేటాయించిన ఒక ఎకరం విస్తీర్ణంలో వాతావరణ మార్పులను తట్టుకోగల 400 మొక్కలను నాటారు. దాదాపు 20 రకాల దేశీయ ఫలవృక్షాలతో కూడిన తోటను అభివృద్ధి చేసే దిశగా ఈ కార్యక్రమం చేపట్టారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ 241 బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ 241 పరిధిలోని పెద్దకుడి చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్, సీఎం సి విభాగం ఏఈ నిఖిల్ సంబంధిత శాఖ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మహిళలు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ వేడుకలను ఆనందంగా జరుపుకునేలా పారిశుద్ధ్యం, లైటింగ్, నిమజ్జనానికి అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు.బతుకమ్మ వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని గుండె గణేష్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జాజేరావు రమేష్, చిన్న, భవానీ శంకర్, కొంచ యాదయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.మక్తా మహబూబ్‌పేట్ -- డివిజన్ 241 రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగుండె గణేష్ ముదిరాజ్.

# విష్ణుపురి ఎన్‌క్లేవ్‌లో పాండుగౌడ్ విజయం

**రాజశేఖర్‌రెడ్డిపై 22 ఓట్ల మెజార్టీతో గెలుపు**

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి)** :విష్ణుపురి ఎన్‌క్లేవ్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో పాండుగౌడ్ విజయం సాధించారు. ప్రత్యర్థి రాజశేఖర్‌రెడ్డిపై 22 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో పాండుగౌడ్‌కు కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

ఎన్నికల కార్యక్రమానికి మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి హాజరై పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్‌గౌడ్, మాజీ అధ్యక్షులు ఉమామహేశ్వర్‌రెడ్డి, నరసింహ, కిరణ్, రాజేందర్, రామ్మోహన్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.

# న్యూ బోయిన్‌పల్లిలో 83 మంది దుకాణదారులకు నష్టపరిహారం ఇవ్వాలి

. ఎమ్మెల్యే శ్రీ గణేష్ కృషితో సీఎం స్పందన: జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, అక్టోబర్ 05.(ప్రజా జ్యోతి):** ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా నేషనల్ హైవే--44 రోడ్డు విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో న్యూ బోయిన్‌పల్లి చిన్నతోకట్ట ప్రాంతంలోని 83 మంది భూ యజమానులు, దుకాణదారులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయడంతో పాటు స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు.సోమవారం పలువురు దుకాణదారులు జంపన ప్రతాప్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు.రోడ్డు విస్తరణతో దుకాణాలను ఖాళీ చేయాల్సి వస్తుందని, దీంతో తమ జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భూ యజమానులు సైతం దుకాణాలు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా బోయిన్‌పల్లి చౌరస్తాలో జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులు సమస్యపై విచారణ పూర్తి చేశారని చెప్పారు.దుకాణదారులకు న్యాయం జరిగేలా మరోసారి ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని జంపన ప్రతాప్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక దుకాణదారులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షల లంచం డిమాండ్.. రూ.లక్ష తీసుకుంటూ పట్టుబడిన ప్రైవేట్ డ్రైవర్




**హైదరాబాద్ అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి ) :**హైదరాబాద్, అక్టోబర్ 5: రంగారెడ్డి జిల్లా డి ఏం డఎచ్ ఓ కార్యాలయంలో లంచం వ్యవహారంపై ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టారు. డి ఏం డ ఎచ్ ఓ స్వర్ణకుమారి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రైవేట్ డ్రైవర్ మద్దూరి కృష్ణయ్యలను నిందితులుగా గుర్తించారు.సీజ్ చేసిన ఫిజియోథెరపీ సెంటర్ తాళాలు అప్పగించడం, తదుపరి చర్యలుడి ఏం డఎచ్ ఓ తీసుకోకుండా ఉండటం, కొత్త లైసెన్స్ జారీ కోసం రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది.అందులో భాగంగా రూ.లక్ష లంచం స్వీకరిస్తుండగా ప్రైవేట్ డ్రైవర్ మద్దూరి కృష్ణయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు.
ముగ్గురు నిందితులను నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.
లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# నగరంలో '7పాడెల్ ఎంఎస్ ధోనీ' ప్రారంభం



**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) :** '7పాడెల్ ఎంఎస్ ధోనీ' పాడెల్, ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రాన్ని క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ సోమవారం జూబ్లీహిల్స్ లో ప్రారంభించినట్లు పాడెల్‌పార్క్ ఇండియా సహ వ్యవస్థాపకుడు జిగర్ దోషి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో పాడెల్ కమ్యూనిటీని విస్తరించడమే లక్ష్యమన్నారు. దేశ వ్యాప్తంగా 320కి పైగా కోర్టులు నిర్మించిన సంస్థ, 2027 చివరికి 500కు పైగా కోర్టులకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేంద్రంలో 3 పాడెల్ కోర్టులు, జిమ్, రికవరీ సూట్, సౌనా, ఐస్ బాత్, ఇన్‌ఫ్రారెడ్ గది, యోగా, పైలేట్స్ స్టూడియో, కేఫే, వీక్షణ గ్యాలరీ ఉన్నాయని చెప్పారు. పాడెల్‌పార్క్ ఇండియా సహ వ్యవస్థాపకులు నిఖిల్ సచ్‌దేవ్, జిగర్ దోషి, ప్రతీక్ దోషి పాల్గొన్నారు. క్రీడాభివృద్ధికి మంచి కోర్టులు, సదుపాయాలు, అందరికీ ఆడే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# త్వరితగతిన పరిష్కరించాలని డీసీ ఆదేశం



**కొంపల్లి అక్టోబర్ 5(ప్రజా జ్యోతి )** కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం నాలుగు వినతిపత్రాలు అందాయి. సుభాష్‌నగర్ డివిజన్--290 పరిధిలోని రామ్‌రెడ్డి నగర్ పార్కులో లింక్ జాలి ఏర్పాటు చేసి, పార్కు స్థలాన్ని పార్కుగానే కొనసాగించాలని కోరారు. పాత, ప్రస్తుత పీటీఐఎన్‌ల ధృవీకరణ, సవరణ, హేతుబద్ధీకరణతో పాటు వాస్తవంగా మదింపు చేయదగిన విస్తీర్ణం ఆధారంగా ఆస్తిపన్ను పునఃమదింపు చేయాలని, ఖాళీగా ఉన్న భవనానికి సంబంధించిన మినహాయింపు దరఖాస్తును త్వరగా పరిష్కరించాలని మరో వినతిలో కోరారు.కొంపల్లిలోని సాధు వాస్వాని ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక ఉన్న బ్యాంక్ కాలనీ పార్కు ప్రాంతాన్ని శుభ్రపరిచి, ప్రాథమిక నిర్వహణ పనులు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని కోరగా.. సూరారం కాలనీ భవానీనగర్‌లో సీసీ రోడ్డు నిర్మించాలని మరో వినతి అందింది. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించిన డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య, సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు

# దూలపల్లి పాఠశాలకు రెండు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



**దుండిగల్ అక్టోబర్ 5(ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుండిగల్ గండిమైసమ్మ మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను సోమవారం మండల సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ కమిషనర్, మండల రెవెన్యూ అధికారి, మండల విద్యాశాఖాధికారి శ్రీకృష్ణతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 16 మంది ఉపాధ్యాయులను ఉత్తమ మండల ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి అవార్డులతో సన్మానించారు. ఇందులో దూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు స్కూల్ అసిస్టెంట్ శ్రీ రాజు, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి పద్మమ్మ ఉన్నారు. తమ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు కె. వెనుగోపాల్ హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులకు అవార్డులు లభించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

# సాయిబాబా నగర్ డ్రైనేజీ సమస్యపై చింతల మాణిక్యరెడ్డి తక్షణ స్పందన



**అల్వాల్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** అల్వాల్,మాచబొల్లారం డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీ రోడ్ నంబర్ 8/బీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్యరెడ్డి తక్షణమే స్పందించారు. కాలనీ వాసులు సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగానే వెంటనే కాలనీకి చేరుకుని, స్వయంగా సమస్యను పరిశీలించారు.డ్రైనేజీ సమస్య కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ వాసులతో మాట్లాడి తెలుసుకున్నారు. సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, దీనిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు కోరగానే వెంటనే స్పందించి, నేరుగా వచ్చి సమస్యను పరిశీలించడంతో పాటు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు చింతల మాణిక్యరెడ్డికి రోడ్ నంబర్ 8/బీ కాలనీ వాసులు, కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్ ల తనిఖీలు

గోవా ఢిల్లీ ప్రాంతాల నుంచి తెస్తున్న 42 మద్యం బాటిళ్లు స్వాధీనం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్లు ఏ అండ్ బి టీం ల సిఐలు రమేష్, గణపతి రెడ్డి సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద ఎయిర్ పోర్ట్ నుంచి వస్తున్న వాహనాలను తనిఖీలు చేశారు.ఈ తనిఖీల్లో లో 42 మద్యం బాటిల్లు గోవా ఢిల్లీ ప్రాంతాల నుంచి వస్తున్నట్లుగా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి అండ్ డి టీముల సిఐలు వెంకటేశ్వర్లు,నాగరాజులు సిబ్బంది కలిసి చేపట్టిన తనిఖీల్లో 81 మద్యం బాటిల్లు పట్టుబడ్డాయి. పట్టుబడిన మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐలు తెలిపారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ చేవెళ్ల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. కార్మికులకు సబ్బులు, నూనెలు, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ కార్డులు, పీఎఫ్ నంబర్లు, నూతన యూనిఫాంలు వెంటనే ఇవ్వాలని కోరారు. ఒకపూట పని విధానంతో పాటు వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి మహిళా కార్మికులకు యూనిఫాంలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో నంబర్ 60 ప్రకారం కార్మికులకు అందించాల్సిన అన్ని వస్తువులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో

# హెచ్ సి యు డిపో యూనియన్ అధ్యక్షులుగా రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బస్సు డిపోలో తెలంగాణ ఆర్.టి.సి వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్ సి యు డిపో యూనియన్ సభ్యులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ శ్రీ బొంతు రామ్మోహన్,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరయ్యారు.వీరితో పాటు టీఎంయూ ప్రధాన కార్యదర్శి. ఈ అశ్వత్థామ రెడ్డి, టి డబ్ల్యు యు ఆర్ టి సి ప్రెసిడెంట్ మొగుల్ల రాజిరెడ్డి, టీఎంయూ ప్రెసిడెంట్ శంకర్,డిపో ఛైర్మెన్ బాలయ్య,డిపో సెక్రటరీ వై.ఎస్. బసప్ప, డిపో ప్రెసిడెంట్ టి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ఆర్.టి.సి వర్కర్స్ యూనియన్ ను గెలిపించాల్సిన అవసరం ఉంది. రాబోయే 09 అక్టోబర్ 2026 న జరగనున్న యూనియన్ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్.టి.సి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు.అనంతరం కార్మికులందరూ బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, బీమన్ శ్రీను, తెలంగాణ ఆర్.టీ.సీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, చీఫ్ అడ్వైసర్ లు మహేష్ గౌడ్, ప్రసాద్,ట్రెజరర్ రవి కుమార్,కమిటీ మెంబర్స్ రవి,మల్లేశం, ఏం శ్రీశైలం,నర్సింలు,శ్రీశైలం,అనిల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ పార్క్ కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** అంజయ్యనగర్ స.నెం. 134,136 లోని 1 ఎకరా 20 గుంటల పార్కు కబ్జాపై చర్యలు తీసుకొని పార్కును రక్షించాలని సిఎంసి కమీషనర్ సృజన కి ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి... కసిరెడ్డి భాస్కరరెడ్డితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న అంజయ్యనగర్, సిద్ధిఖ్ నగర్ వాసులు...పార్కుల కబ్జాపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసిన సిఎంసి కమీషనర్ సృజన. జనం కోసం ఫిర్యాదును తీసుకొని పార్కు కబ్జాలపై సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ... యూస్ లెస్ ఫెల్లోస్ ఏం చేస్తున్నరు. సోమవారం ఇది రెండో ఫిర్యాదు అని చెబుతూ తప్పకుండా చర్యలు తీసుకుంటామని జనం కోసం కు సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన హామీ ఇచ్చారు.

# కేఎల్‌హెచ్ హైదరాబాద్‌లో ఏజెంటిక్ ఏఐ క్యాంపస్




**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు మొట్టమొదటి ఏజెంటిక్ ఏఐ క్యాంపస్ కార్యక్రమాన్ని కేఎల్‌హెచ్ హైదరాబాద్ ప్రారంభించినట్లు కేఎల్‌హెచ్ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ హెచ్‌సీఎల్ గ్రూప్ ఏఐ ల్యాబ్స్‌తో అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకుందని తెలిపారు. హెచ్‌సీఎల్ గ్రూప్ ఏఐ ల్యాబ్స్ జాతీయ అధిపతి దీపక్ సర్వనన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు చెప్పారు. కేఎల్‌హెచ్ బచుపల్లి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వర రావు, నైపుణ్యాభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ కేఎల్‌హెచ్ తరపున ఎంఓయూలో పాల్గొన్నట్లు చెప్పారు. బచుపల్లి, అజీజ్‌నగర్ క్యాంపస్‌లలో విద్యార్థులకు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసనం, ఏఐ అప్లికేషన్లు, ఏజెంటిక్ ఏఐపై శిక్షణతో పాటు బాధ్యతాయుతమైన ఏఐ వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుడు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి అక్టోబర్ 5(ప్రజా జ్యోతి )** కూకట్ పల్లి: మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు.. అందుకే అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు..

# అభిమాన జనసంద్రంలో గ్యారాల జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు

## గ్యారాల సేవలను కొనియాడిన మల్ రెడ్డి రంగారెడ్డి,బీర్ల ఐలయ్య

**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జీఎస్ సేవా సమితి చైర్మన్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు అభిమాన జనసంద్రం నడుమ పసుమాములలోని స్వర్ణ మహల్‌లో ఘనంగా నిర్వహించారు. గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు భారీగా తరలిరావడంతో స్వర్ణ మహల్ ప్రాంగణం సందడిగా మారింది. పూలమాలలు, శాలువాలతో అభిమానులు ఆయనను ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌తో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

**ప్రజా సేవే గ్యారాల శ్రీనివాస్ గౌడ్ బలం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ప్రజలతో మమేకమై పనిచేస్తూ, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో ప్రజలకు అందించిన సేవలతో పాటు, జీఎస్ సేవా సమితి ద్వారా పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే తపన ఆయనలో కనిపిస్తుందని పేర్కొన్నారు.ప్రజల కష్టాల్లో అండగా నిలిచే వ్యక్తికి అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఆయనపై ఉన్న ప్రజాభిమానానికి నిదర్శనమని నాయకులు అన్నారు. గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

**అభిమానులకు గ్యారాల కృతజ్ఞతలు**

తన జన్మదిన వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు గ్యారాల శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను జీవితాంతం మరువలేనని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. తనపై ఇదే అభిమానాన్ని, ఆశీస్సులను ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి, బాటసింగారం రైతు సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కుంట్లూరు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమగోని భాస్కర్ గౌడ్, పెద్ద అంబర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండుగల రాజు, మాజీ కౌన్సిలర్లు



విజయేందర్ రెడ్డి, పాశం దామోదర్, సిద్ధంకి కృష్ణారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,సహకార బ్యాంక్ సభ్యులు ముత్యాల రాజశేఖర్‌రావు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్, జయప్రకాశ్ నగర్ కాలనీ అధ్యక్షులు సముద్రాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సేవా ప్రస్థానానికి 25 ఏళ్లు.. అక్టోబర్ 7న కలశ యాత్ర



**అల్వాల్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అక్టోబర్ 7న దేశసేవ--వికసిత్ భారత్ సేవాజ్యోతి కలశ యాత్ర నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు అంటే 9,129 రోజుల సుదీర్ఘ ప్రయాణమని, ఈ కాలంలో ప్రధాని మోదీ దేశ అభివృద్ధికి అనేక కీలక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.దేశంలో సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు, జాతీయ భద్రతను బలోపేతం చేయడం, విదేశాంగ విధానంలో భారత్ ప్రతిష్ఠను పెంచడం వంటి అనేక రంగాల్లో ప్రధాని మోదీ విశేష కృషి చేశారని గిరి వర్ధన్ రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా ఆయన నాయకత్వంలో దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అక్టోబర్ 7న నిర్వహించనున్న సేవాజ్యోతి కలశ యాత్రకు జిల్లాలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ప్రజాసేవలో సాగించిన సుదీర్ఘ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్, మల్లారెడ్డి శ్రీనాథ్ గౌడ్, మాణిక్య రెడ్డి, ఉడుత నవీన్, ధనలక్ష్మి, మహేందర్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, అజయ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, మురళి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి పౌరులతో ప్రత్యక్షంగా కమిషనర్ ముఖాముఖి

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పౌరులతో ప్రత్యక్షంగా మాట్లాడి,వారి సమస్యలను స్వయంగా విన్నారు.సంబంధిత శాఖల అధిపతులతో కలిసి పౌరులు సమర్పించిన ఫిర్యాదులను పరిశీలించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 44 ఫిర్యాదులు అందాయి:టౌన్ ప్లానింగ్ -- 31,ఇంజినీరింగ్ -- 6,అర్బన్ బయోడైవర్సిటీ -- 2,ఎస్టేట్స్ -- 1,ఫుడ్ సేఫ్టీ -- 1,రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్) -- 1,శానిటేషన్ -- 1,అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ -- 1,ప్రతి ఫిర్యాదును ప్రత్యేకమైన గ్రీవెన్స్ ఐడీ,ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేస్తున్నారు.దీని ద్వారా పౌరులు తమ ఫిర్యాదు స్థితి, పరిష్కార పురోగతిని ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం ఉంటుంది.ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి,నిర్ణీత గడువులోగా అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.ఫిర్యాదుల పరిష్కారం పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు నిరంతరం ఫాలోఅప్ చేస్తూ,పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ 8వ సాధారణ సమావేశం

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ 8వ సాధారణ సమావేశం సీఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సీఎంస కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖల అధిపతులు పాల్గొన్నారు.సమావేశంలో మున్సిపల్ మౌలిక వసతులు,రహదారులు, చెరువుల అభివృద్ధి,పౌర సేవలు తదితర అంశాలకు సంబంధించిన పలు ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదించారు. సమావేశంలో పరిశీలించి ఆమోదించిన ముఖ్యమైన ప్రతిపాదనలు:

ఎస్ ఎన్ డి పి బాక్స్ డ్రెయిన్ పనులు: కూకట్‌పల్లి జోన్ పరిధిలో ట్రెండ్జ్ జూనియర్ నుంచి వాషిణవి ఫ్రైడ్ అపార్ట్‌మెంట్ వరకు, ఇప్పటికే ఉన్న బాక్స్ డ్రెయిన్‌కు అనుసంధానిస్తూ మిగిలిన బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టేందుకు ?5.95 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదన ఆమోదించారు.దుర్గం చెరువు లేక్‌ఫ్రంట్ అభివృద్ధి: దుర్గం చెరువు పరిధిలో సుమారు 140 ఎకరాల్లో సమగ్ర లేక్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవనానికి ప్రత్యేక ప్రయోజన సంస్థ ఏర్పాటు ప్రతిపాదనను ఆమోదించారు. గాజులరామారం సర్కిల్ కార్యాలయం: గాజులరామారం సర్కిల్ కార్యాలయ భవన నిర్మాణానికి ?5.18 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనను ఆమోదించారు.





మోడల్ రోడ్డు అభివృద్ధి: హిందూ--ముస్లిం గ్రేవ్‌యార్డ్ నుంచి ఆల్విన్ కాలనీ సర్కిల్ సరిహద్దు వరకు మోడల్ రోడ్డు అభివృద్ధికి ?2.95 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనను ఆమోదించారు. టీ-వర్క్స్ భాగస్వామ్యం: మున్సిపల్ సమస్యలకు వినూత్న పరిష్కారాలు, ప్రోటోటైపింగ్ సాంకేతిక ఆధారిత పరిష్కారాల అభివృద్ధి కోసం టి -వర్క్స్ ఫౌండేషన్ తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం కు సంబంధించిన చర్యలను ఆమోదించారు.చింతల్ కుంట చెరువు అభివృద్ధి: చింతల్ కుంట చెరువు పునరుజ్జీవనం, అభివృద్ధిలో భాగంగా పూడికతీత, కట్టల రక్షణ,నీటి నాణ్యత పునరుద్ధరణతో పాటు నార్లకుంట చెరువుకు అనుసంధానించే బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు ?21.59 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనను ఆమోదించారు.మున్సిపల్ మౌలిక వసతులు,సి డి వ్యర్థాల నిర్వహణ,జీవ వైవిధ్యం,ఇంధన నిర్వహణ,పౌర సేవలు తదితర అంశాలకు సంబంధించిన పలు ఇతర ప్రతిపాదనలను కూడా సమావేశంలో పరిశీలించి ఆమోదించారు. జీడిమెట్ల సిడి ప్రాసెసింగ్ సదుపాయం, మున్సిపల్ స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి.మున్సిపల్ మౌలిక వసతులను బలోపేతం చేయడం, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడం,కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయంతో చేపట్టే దిశగా సమావేశంలో ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కేసు నమోదు ఎస్ఐ విఠల్



**బషీరాబాద్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేశామని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం వీర్‌సెట్టి పల్లి వాగు నుండి కాశీంపూర్ గ్రామానికీ అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఈసుక తరలిస్తున్న నలుగు ట్రాక్టర్లు 1)బి ఆర్ నెంబర్ టీఎస్34 టిబి4520 డ్రైవర్ గోవింద్ తండ్రి రామప్ప గ్రామం గోనూర్ తాండూర్ మండల్ 2)టూ టీఎస్34బి4318 డ్రైవర్ అనంతప తండ్రి భీమప్ప గోనూర్3) టీఎస్34డి7728 డ్రైవర్ రాజు తండ్రి భీమప్ప గోనూర్ 4)టీఎస్ టిఆర్2722 డ్రైవర్ ప్రసాద్ తండ్రి పకీరప్ప రెడ్డి ఘనపూర్ గాలా వాటిని మల్కన్‌గిరి వధ నాలుగు ఇసుక ట్రాక్టర్లను స్వాదిన పర్చుకోని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ తారలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ విఠల్ తెలిపారు.

# సురేష్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 05(ప్రజాజ్యోతి)** సమాజ ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతిరోజూ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వారి సేవలు అభినందనీయమని యాదగిరిగుట్ట ఆలయ కమిటీ సభ్యురాలు పి. ఈశ్వరమ్మ యాదవ్, మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్ అన్నారు. సురేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మన్సూరాబాద్ డివిజన్‌లోని మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పి. ఈశ్వరమ్మ యాదవ్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి తెల్లవారుజామునే విధులకు హాజరై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎండ, వానను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్న వారి సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా పారిశుద్ధ్య



కార్మికులకు చీరలు అందించడం ద్వారా వారి సేవలకు గౌరవం కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు.పోచబోయిన సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలను కేవలం ఆర్భాటంగా కాకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మన చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఉండేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికుల సేవలకు గుర్తింపుగా చీరలు అందజేసినట్లు తెలిపారు. వారి కష్టానికి విలువ కట్టలేమని, సమాజం కోసం వారు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఆత్మీయంగా చీరలు అందజేసి, వారి సేవలను అభినందించిన పి. ఈశ్వరమ్మ యాదవ్, పోచబోయిన సురేష్ యాదవ్‌లను పలువురు అభినందించారు.

# వైద్యుల నిర్లక్ష్యంతోనే పేదల ప్రాణాలు పోతున్నాయి

అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి బుడిగ జంగం వెంకటేష్



**తాండూరు అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** :-తాండూరు పట్టణ శివరులో కొనసాగుతున్న మాత శిశు సంరక్షణ ఆసపత్రి(ఎం సి హెచ్ )లో విధులు నిర్వహిస్తున్న వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పేద ప్రజలకు సరైన వైద్యం అందక విలువైన ప్రాణాలు పోతున్నాయని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ నియోజకవర్గ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరులోని మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు భాను కుమార్, శంకర్, రాము గౌడ్, మహేష్, బంటి తదితరులు ఉన్నారు.

# 24 గంటల నిరంతర కరెంటు అందించాలి..

## నీరు అందక పంటలు ఎండిపోతున్న వైనం.

## డి ఈ శ్యాంసుందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేత.

## ఎస్ బి పల్లి గ్రామ రైతులు..

**కొత్తూరు అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** 24 గంటల కరెంటు అందించి మమ్మల్ని ఆదుకోవాలని ఎస్బి పల్లి గ్రామ రైతులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణతో కలిసి వెళ్లి సోమవారం డి ఈ శ్యాంసుందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరంతరంగా 24 కరెంటు సరఫరా ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కేవలం 12 గంటల కరెంటు మాత్రమే వస్తుండడంతో పంటలకు సరిపడ నీరు అందక తాము తీవ్రంగా నష్టపోతున్నామని, ఎస్బి పల్లి, సిద్ధాపూర్, వై.యం తండా, కొడిచర్ల, కోడిచెర్ల తండా, చింతగట్టు తాండ రైతులకు 24 గంటల కరెంట్ అందించి మమ్మల్ని ఆదుకోవాలని వారు లేఖలో పేర్కొన్నారు.



# సీఎంసీ కూల్చివేతల చర్యలు అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లలో అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ బృందాలు కొనసాగించాయి.

**సోమవారం చేపట్టిన చర్యల్లో:**

16 అనధికార నిర్మాణాలు గుర్తింపు,17 కూల్చివేతలు చేపట్టారు.3 నోటీసులు జారీ
3 అనధికార నిర్మాణాలను సీజ్ చేశారు.జోన్‌ల వారీగా కూల్చివేతలు, శేరిలింగంపల్లి జోన్ -- 5
కూకట్‌పల్లి జోన్ -- 4,కుత్బుల్లాపూర్ జోన్ -- 8
మూడు జోన్లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తున్నాయి.గుర్తించిన ప్రతి కేసుపై నిర్దేశిత విధానం, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

# ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ స్నీకర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) :** గల్లీ ల్యాబ్స్ రూపొందించిన లిమిటెడ్-ఎడిషన్ స్నీకర్‌ను రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఆవిష్కరించినట్లు డియాజియో ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ ఆనందిత దత్తా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గల్లీ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు అర్జున్ సింగ్ తోకలసి ఆయన మాట్లాడుతూ 'చూజ్ బోల్డ్' తత్వంతో స్ట్రీట్‌వేర్ సంస్కృతిలో భాగంగా ఈ స్నీకర్‌ను రూపొందించినట్లు తెలిపారు. వరుణ్ సూద్, కరణ్ టాకర్ తమ అథ్లెటిక్, సాహసోపేత వ్యక్తిత్వం, వ్యక్తిగత శైలి ద్వారా ఈ సహకారానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారని పేర్కొన్నారు.

# పెద్దతోకట్ట అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 5.(ప్రజా జ్యోతి):** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బోయిన్‌పల్లి సెక్టార్, సికింద్రాబాద్ ప్రాజెక్ట్ పరిధిలోని పెద్దతోకట్ట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో జక్కుల రూప మహేశ్వర్ రెడ్డి, సిడిపిఓ డా. స్వప్న, సూపర్‌వైజర్ లక్ష్మి, డి హెచ్ ఈ డబ్ల్యు విభాగానికి చెందిన ఝాన్సీ, ఐసిపిఎస్ టీమ్ సభ్యురాలు వనిత, ఆర్య జనని ప్రతినిధి ప్రవళిక, పద్మ--ఆశ్రిత ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బీఆర్‌ఎస్ నాయకుడు చందర్‌కు ముద్దం నర్సింహ యాదవ్ పరామర్శ



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల డిశ్చార్జ్ అయిన బీఆర్‌ఎస్ నాయకుడు చందర్ను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి,కడ అధికారి వెంకట్ రెడ్డి.





**దౌల్తాబాద్ అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని కౌడిడ్ గ్రామంలో 30 లక్షలతో మరియు కుప్పగిరి గ్రామం లో 30 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి మరియు కడ అధికారి వెంకట్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మించి ప్రజలకు ప్రభుత్వం వారిదిగా పని చేస్తుందని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు,ఈ కార్యక్రమంలో కడ అధికారి వెంకటరెడ్డి,ఎంపిడివో ఉషానప్ప,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా డిసిసి సభ్యులు జంగం వీరన్న,సర్పంచ్ రామచందర్,సర్పంచ్ లు ప్రమోద్ రావు, శ్రీకాంత్ రెడ్డి, రోజ రమేష్,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కుర్మనీ దస్తప్ప,కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు,

# సీనియర్ రిపోర్టర్ కోస్గి కుమార్ దంపతులకు ఘన సన్మానం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** అక్టోబర్ 05 : వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని సీనియర్ రిపోర్టర్ కోస్గి కుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.చౌడాపూర్ మండల మాజీ జడ్పీటీసీ రాందాస్,తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మదిపల్లి వెంకట్,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మేఘ్యా నాయక్,చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో దంపతులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.కోస్గి కుమార్ జర్నలిజం రంగంలో అందిస్తున్న సేవలను అభినందించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో,సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.కోస్గి కుమార్ దంపతులు ఆయురారోగ్యాలతో,ఆనందంగా మరెన్నో పెళ్లిరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చాకల్‌పల్లి సర్పంచ్ పటేల్ చిన్నయ్య,చిన్న మేఘన తండా సర్పంచ్ కొట్టే నాయక్,పుర్సంపల్లి ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,కన్మన్ కాల్వ లింగం,పత్రికా మిత్రులు జోగు శ్రీనివాస్,విజయ్,పరిగి అశోక్ మరియు గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు హెచ్‌ఏఎల్ విద్యార్థిని ఎంపిక

45వ సబ్‌జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు ఎం. భవిష్య




**బోయిన్ పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** బిలాయ్‌లో జరగనున్న 45వ సబ్‌జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2026--27 పోటీలకు హైదరాబాద్ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)కు చెందిన ఎం. భవిష్య ఎంపికైంది. వాచ్‌ఏఎల్‌లో పనిచేస్తున్న జగదీష్ కుమార్తె అయిన భవిష్య ప్రస్తుతం వివేకానందనగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. హెచ్‌ఏఎల్ గ్రౌండ్స్‌లో బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ పొందుతూ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. భవిష్య ఎంపికపై హెచ్‌ఏఎల్ క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సెక్రటరీ సాయినాథ్, ట్రెజరర్ బాలాజీ, తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ వి.వి. రమణ, హెచ్‌ఏఎల్ బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ జోగారావు, కోచ్ పి.ఎం.పి. సారధిరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ ప్రాధాన్యత అని అన్నారుమల్లారెడ్డి నగర్ బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, కస్తూరి బాలరాజ్, కైలాష్ కాలనీ అధ్యక్షులు సందేశ్ రెడ్డి, సందీప్ కాలనీ అభివృద్ధి కోసం టబిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి వినతి పత్రం అందజేశారు

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలి

జర్నలిస్టులకు నగదు రహిత వైద్య కార్డులు జారీ చేయాలి
ఈజేహెచ్‌ఎస్ పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 05 :** వికారాబాద్ జిల్లా చౌరాపూర్ మండల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ద్వారా విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ,ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నగదు రహిత వైద్య కార్డులు వెంటనే జారీ చేయాలని కోరారు.అదేవిధంగా జర్నలిస్టుల కోసం గతంలో అమలు చేసిన ఈజేహెచ్‌ఎస్ వైద్య పథకాన్ని పునరుద్ధరించి,మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నందున వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ మేరకు చౌడాపూర్ మండల జర్నలిస్టులు పోస్టు కార్యాలయానికి వెళ్లి పోస్టు సిబ్బంది ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్టు కార్డులు పంపించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల పత్రికా మిత్రులు కోస్గి కుమార్,పరిగి అశోక్,బి.వెంకట్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం అన్ని దానాల కంటే గొప్ప దానం

డబ్బునీ వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా
జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెచ్చుకు ఆనంద్







**మోమిన్‌పేట, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాలు కాపాడవచ్చని ఇలాంటి మంచి కార్యక్రమానికి ముందుకు రావడం డి వెంకట్ కు అభినందించెదగా విషయమని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు మోమిన్‌పేట మండల పరిధిలో మోమిన్‌పేట్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డబ్బుల వెంకట్ జన్మదిన సందర్భంగా స్థానిక బికెఆర్ కళ్యాణమండమంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎనకతల సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, టేకులపల్లి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వికారాబాద్, ధారూర్, కోట్‌పల్లి, మర్పల్లి, బంటారం తదితర ప్రాంతాల నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి డబ్బునీ వెంకట్‌కు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డబ్బునీ వెంకట్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి..

గాంధీగిరి పేరుతో పోస్టుకార్డ్ ఉద్యమం చేపట్టిన పరిగి జర్నలిస్టులు
పోస్టుకార్డ్ ఉద్యమం




**పరిగి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా పరిగి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిగిలో జర్నలిస్టులు గాంధీగిరి పేరుతో పోస్టుకార్డ్ ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖలను పోస్టు చేసి, జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించే దిశగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను వెంటనే అందించాలని కోరారు. అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్య సేవలతో పాటు జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుతూ ఈ పోస్టుకార్డ్ ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు కె. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పర్షమోని బాబు, నాయకులు సురేష్ బాబు, రాఘవేందర్, ముక్తార్, సతీష్, ప్రఫుల్, యూసుఫ్ అలీ, జ్యోతిలింగం గౌడ్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అహింస దినోత్సవం ముగింపు

## ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు 2026 ఎంపిక

**హైద్రాబాద్ , అక్టోబర్ 05 :** తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు అబిడ్స్ లోని బొగ్గుల కుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ 157 వ జయంతి మరియు అంతర్జాతీయ అహింస దినోత్సవం ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు సమాజ సేవకులకు మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు 2026 కు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, పూలమాల, శాలువాతో ఘనంగా పురస్కారాలు ప్రధానం చేస్తున్నామని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ వేడుక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త మరియు సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ టి అంజనీ దేవి, తోపాటు డాక్టర్. వి .దీపిక, మడిగల విజయభాస్కర్ రెడ్డి, శ్రీ గాజుల అంజయ్య, డాక్టర్ ఎం. సంగీతారెడ్డి, డాక్టర్ రవితేజ, డాక్టర్ ఎం. రాజ్ కుమార్, డాక్టర్ పి. అశ్విని రెడ్డి, శ్రీ ఎస్. మధుసూదన్, శ్రీపి. సుందర్



,శ్రీ తరుణ్ కుమార్ మెహతా, ఎడ్ల బాలరాజ్, శ్రీ కుంబర్తి రవీందర్, శ్రీమతి ఎం కిరణ్ మై, శ్రీ మిత్ర జాన్ బునియన్, మహమ్మద్ సాహెబ్ రూమి, శ్రీ కె.జోజి రెడ్డి, శ్రీ కె. ప్రపూర్ణ రెడ్డి ,శ్రీ జమీల్ రబ్బాని లకు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ శాస్త్ర నిపుణులు సీనియర్ ప్రొఫెసర్ మరియు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రముఖ సాహితీవేత్త ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు ,లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లయన్. ప్రేమ్ చంద్ జైన్ మరియు ప్రొఫెసర్ రిటైర్డ్ ఇంటర్నేషనల్ ఆర్బిటర్ చెస్ మరియు ప్రెసిడెంట్ యునైటెడ్ ఏపీ చెస్ అసోసియేషన్ మేజర్ కె. ఎ .శివప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు

## ప్రజలకు సమాచారం లేకుండానే అభివృద్ధి పనులకు శ్రీకారం..

కనీసం కాలనీవాసులకు ముందస్తు సమాచారం ఎక్కడ.....?

శంకుస్థాపనలకే ప్రజాప్రతినిధులు పరిమితమా...?

**శామీర్ పేట్, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న శంకుస్థాపనలపై ఇప్పుడు ప్రజల్లో చర్చ మొదలైంది. ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడం స్వాగతించదగ్గ విషయమే అయినా.. వాటి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కనీస సమాచారం కూడా ప్రజలకు, స్థానిక కాలనీవాసులకు, విలేకరులకు ఇవ్వకపోవడం ఎందుకన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ నిధులతో 10వ వార్డులో రూ.2.50 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, 2వ వార్డులో రూ.2.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. మొత్తం రూ.5 లక్షలతో చేపడుతున్న ఈ పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.అయితే ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాల్సిన అవసరం లేదా? పనులు ఎక్కడ జరుగుతున్నాయి.. ఎన్ని నిధులు కేటాయించారు.....? పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి....? కాంట్రాక్టర్ ఎవరు....? పనుల నాణ్యతను ఎవరు పర్యవేక్షిస్తారు...? అనే విషయాలను ప్రజలకు




బహిరంగంగా తెలియజేయాల్సిన బాధ్యత ఎవరిది....? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఫొటోలకు ఫోజులివ్వడం మాత్రమే ప్రజాప్రతినిధుల బాధ్యత కాదని, పనులు పూర్తయ్యే వరకు వాటి పురోగతిని పర్యవేక్షించి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందని స్థానికులు అంటున్నారు. ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజలకు తెలియకుండా నిర్వహించడం వల్ల అభివృద్ధి పనులపై అనవసరమైన అనుమానాలకు తావిస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కాలనీవాసులకు తమ ప్రాంతంలో ఏ పని జరుగుతుందో, దాని వెనుక ఉన్న నిధులు, పనుల ప్రమాణాలు, పూర్తి చేసే గడువు వంటి వివరాలు తెలియాల్సిన అవసరం ఉంది. మున్సిపల్ నిధులు అంటే ప్రజల డబ్బే, అలాంటి నిధులతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత ఉండాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని స్థానికులు కోరుతున్నారు. శంకుస్థాపన సమయంలో ఫొటోలు దిగడం కంటే.. పనులు నాణ్యతగా పూర్తయ్యేలా చూడటమే ప్రజాప్రతినిధుల అసలు బాధ్యత అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయన్న వార్త కంటే.. అవి ఎప్పుడు పూర్తవుతాయి....? ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూరుతుంది...? ఖర్చు చేస్తున్న రూ.5 లక్షలకు సరైన ఫలితం దక్కుతుందా...? అనే ప్రశ్నలకు మున్సిపల్ పాలకవర్గం, అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజల కోసం.. ప్రజల డబ్బుతో.. ప్రజలకు తెలియకుండానే పనులు ప్రారంభిస్తే ఆ అభివృద్ధి ఎవరి కోసం అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాత్రం ప్రజాప్రతినిధులదే.

## ఇది ప్రజా ప్రభుత్వమా ప్రజలను పీడించే ప్రభుత్వమా

లంచాల ఆరోపణలపై క్షేత్రస్థాయి విచారణ జరపాలి

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,షాద్‌నగర్ మాజీ

ఎమ్మెల్యే బక్కని నర్సింలు

**షాబాద్ అక్టోబర్ 5( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రచారం చేసుకుంటోందని, ప్రజా ప్రభుత్వం అయితే ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలి తప్ప ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉండకూడదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. సోమవారం తిమ్మారెడ్డి గూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి సంబంధించిన భూబాధితులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు తమ తమ ఇబ్బందులను సమస్యలను ఆయనకు క్లుప్తంగా వివరించారు .తిమ్మారెడ్డి గూడ గ్రామంలో వారణాసి యాదయ్య కుటుంబ సభ్యులను, స్థానిక నాయకులతో కలిసి యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, కుటుంబ సభ్యుల నుంచి భూమికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... షాబాద్ మండలం తాళ్లపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 483లో భూములకు సంబంధించిన సమస్యపై మనస్తాపానికి గురై వారణాసి యాదయ్య మృతి చెందడం బాధాకరమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు.



షాబాద్ మండలం తాళ్లపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 483లో వానరాసి యాదయ్య తమ్ము?మడి కొడుకు, కొడలు తమకు నాలుగు ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్న ఆయన, భూ రికార్డుల్లో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తమ భూమి ఎంతత ఉందో చూపిచండి సార్ అంటే ఇయ్యల రేపే, ఎలుండి అని చివరికి కొంత డబ్బ?బలు అయితయ్య?య అని అడిగిన్నట్న?ల గా తెలిసిందన్ష?నరు. రికార్డులను సరిచేస్త?తని ఖచీ?చతంగా ఆర్ఐ విజయ్ కుమార్ చేపినందుకు వారు డబ్బులు లేని పరిస్థితుల్లో బంధువుల సహాయంతో, మహిళకు చెందిన చెవి పోగులను ఎస్‌బీఐలో తాకట్టు పెట్టి రూ.20 వేలు, బంధువుల వద్ద మరో రూ.50 వేలు తీసుకుని మొత్తం రూ.70 వేలు సమకూర్చిన తర్ష?వత ఆర్? విజయ్‌కుమార్‌కు షాద్‌నగర్‌లోని ఎం.ఈ. హోటల్ సమీపంలో ఆ మొత్తాన్ని అందజేసినట్లు బాధితులు అందించిన్నట్న?ల తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు



సేవలు అందించాల్సిన సమయంలో లంచాల ఆరోపణలు రావడం ఆందోళనకరమని ఆయన అన్నారు. . తరతరాలుగా అసైన్డ్ భూమిగా సాగు చేసుకుంటున్నప్పటికీ, ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ పోలింగ్ ప్రక్రియలో రికార్డుల్లో యాదయ్యకు సంబంధించిన భూమి లేదని రెవెన్యూ అధికారులు చెప్పడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కుటుంబ సభ్యులు నర్సింహులు దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయంపై సమగ్రంగా వివరాలు సేకరించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని నర్సింహులు హామీ ఇచ్చారు.ఈ వ్యవహారంపై స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని, రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. బాధిత రైతులకు న్యాయం చేయడంతో పాటు ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతుల భూ సమస్యలపై ఎమ్మార్వో కీలక హామీ

పది రోజుల్లో అర్హులకు న్యాయం చేస్తాం: అన్వర్

అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై విచారణ.. కఠిన చర్యలు తప్పవు

షాబాద్ అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి ) తిమ్మారెడ్డిగూడ గ్రామంలోని 483 సర్వే నంబర్ భూముల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. భూముల రికార్డుల్లో జరిగిన మార్పులపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు సంబంధించిన భూములను ఇతరుల పేర్లపైకి మార్చారని, నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ భూముల వ్యవహారంపై మనస్తాపానికి గురైన ఓ రైతు నిన్న గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో కలకలం రేపింది. మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం.. 483 సర్వే నంబర్‌లో ఉన్న భూమికి సంబంధించి తమ కుటుంబ సభ్యుల పేర్లు తొలగించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆయన మృతి చెందారని తెలిపారు.ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారుల తీరుపై కూడా కుటుంబ సభ్యులు ఆరోపణలు చేశారు. ముఖ్యంగా ఆర్ఐ విజయ్ కుమార్‌తో పాటు ఎమ్మార్వో అన్వర్‌పై ఆరోపణలు చేస్తూ.. భూముల రికార్డుల విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.గ్రామస్తుల మాట్లాడుతూ...483 సర్వే నంబర్‌లో పలువురు నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. భూములను సాగు చేసుకుంటూ హక్కులు కలిగి ఉన్న రైతుల వివరాలను పరిశీలించి, రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి నిజమైన రైతులకు భూములను తిరిగి అందించాలని అధికారులను కోరారు.భూముల రికార్డుల్లో ఎప్పుడు, ఎవరి ఆధారంగా మార్పులు జరిగాయి..? ఎవరి పేర్లపై భూములు నమోదయ్యాయి..? అనే అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



ఎమ్మార్వో అన్వర్ మాట్లాడుతూ...

గతంలో పనిచేసిన రెవెన్యూ సిబ్బంది ద్వారా అవకతవకలు జరిగాయనే విషయం తన దృష్టికి తాజాగా వచ్చిందని తెలిపారు.483 సర్వే నంబర్ భూముల వ్యవహారంపై సమగ్రంగా పరిశీలించి.. నిజమైన రైతులను గుర్తించి పది రోజుల్లోపు న్యాయం చేస్తామని ఎమ్మార్వో అన్వర్ హామీ ఇచ్చారు.అలాగే తన పరిధిలోని రెవెన్యూ సిబ్బంది ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో తేలితే.. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రైతులు అందించే పత్రాలు, భూమికి సంబంధించిన రికార్డులు, రెవెన్యూ దస్తావేజులను పరిశీలించిన అనంతరం వాస్తవాలను నిర్ధారించి చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

## రాజేశ్వర్ రావును సన్మానించిన ముద్దం నర్సింహా యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన డా. ఎస్.ఎం. రాజేశ్వర్ రావును మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ, సమాజ సేవలో రాజేశ్వర్ రావు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ కమిటీ డైరెక్టర్ ఎద్దుల మల్లేష్ యాదవ్ (రాజు యాదవ్), నరసింహారావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో వివాహిత మృతి

**బోయిన్ పల్లి, అక్టోబర్ 5.(ప్రజా జ్యోతి):** అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోయిన్ చెరువులో ఓ వివాహిత మృతి చెందిన ఘటన సోమవారం వెలుగుచూసింది. అంజయ్యనగర్‌కు చెందిన మౌనిక (పేరు మార్చలేదు) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె బోయిన్ చెరువు సమీపంలో కనిపించినట్లు స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం చెరువులో ఆమె మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు



పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మౌనికకు నాగరాజుతో 13 ఏళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు విషాదంలో మునిగిపోయారు.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ సముదాయాలు

కాపాడాలంటూ కలెక్టర్ కు వినతి



**శామీర్ పేట్, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ సముదాయాలను కాపాడాలంటూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ వినతి పత్రం ఇచ్చారు.ప్రభుత్వానికి చెందిన ఆస్థులను ప్రైవేట్ వ్యక్తుల కబంధ హస్తాల్లో పెట్టుకుని అటు కోర్టులను, ఇటు మున్సివల్ కార్యాలయ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న మడిగెల అద్దెదారులపై విచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని,వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 సంవత్సరానికి ముందు అప్పటి సర్పంచ్ సంగిశెట్టి నర్సింలు ఆధ్వర్యంలో రెండు మడిగెలను నిర్మించి గ్రామపంచాయతి తీర్మాణం మేరకు అద్దెకు ఇచ్చారని తెలిపారు. అనంతరం ఏర్పాటైన నూతన గ్రామపంచాయతి సర్పంచ్ దోసకాయల వెంకటేష్ మరో 4 మడిగెలను గ్రామపంచాయతి నిధులతో ఏర్పాటు చేసి అనాటి భూగర్భ గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి శిలాఫలకం ఏర్పాటు చేశారని,మొత్తం ఆరు మడిగెలను అద్దెకు కేటాయించారన్నారు. కాగా 2006, 2011, 2019 సంవత్సరాల్లో ఎన్నుకోబడిన పాలక వర్గాలు అద్దెను పెంచడంతో కిరాయి చెల్లిస్తు వస్తున్నారు. ఇటీవల ఏర్పాటైన మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రిలోని ఆరు మడిగెలను అద్దె బహిరంగ వేళం వేయడానికి నోటీసులు పంపించారు. కాగా ప్రస్తుతం ఆ మడిగెలను తమ సొంత మడిగెలుగా చిత్రీకరిస్తు కోర్టును ఆశ్రయించి మున్సివల్ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో పూర్తి విచారణ జరిపి చట్టరిత్యా అద్దెదారులకు కేటాయించిన మడిగెలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బహిరంగ వేళం వేయాలని కోరారు.

## జొమాటో డెలివరీ బాయ్‌పై దంపతుల దాడి

**బోయిన్ పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** కార్ఖానా పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాసవి నగర్‌లో జొమాటో డెలివరీ బాయ్‌పై భార్యాభర్తలు దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఆహారం డెలివరీ చేసేందుకు వెళ్లిన సమయంలో స్వల్పంగా ఆలస్యం కావడంతో ఆగ్రహానికి గురైన దంపతులు డెలివరీ బాయ్ ఆశిష్‌పై దాడి చేసినట్లు సమాచారం.వినియోగదారులు పంపిన లొకేషన్ తప్పుగా ఉండటంతో డెలివరీ ఆలస్యమైందని ఆశిష్ వివరించినప్పటికీ, వారు వినకుండా తనపై విచక్షణారహితంగా దాడి చేశారని బాధితుడు



ఆరోపించాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. ఈ ఘటనపై బాధితుడు ఆశిష్ కార్ఖానా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే తనపై దాడి జరిగినప్పటికీ పోలీసులు చిన్న కేసు మాత్రమే నమోదు చేశారని ఆశిష్ ఆరోపించాడు.తనపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశాడు.


Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# మోదీజీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని ఘనంగా నిర్వహిద్దాం

అక్టోబర్ 7న శోభా గార్డెన్‌లో ప్రత్యేక కార్యక్రమం



**బోయిన్ పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 7న శోభా గార్డెన్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీజీ.. అనంతరం దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ప్రజాసేవలో 25 ఏళ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మోదీజీ నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల పురోగతి, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి పెరిగిన గుర్తింపు తదితర అంశాలను ప్రజలకు వివరించనున్నట్లు నాయకులు తెలిపారు.వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మోదీజీ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

. 'నమో సేవాగాథ' వీధి నాటకాలు.. మోదీజీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 'నమో సేవాగాథ' వీధి నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 7న శోభా గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు శరత్, బాలచంద్ర, శేఖర్, తిరుపతి, సుభారావు, శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్, నవీన్, ధనలక్ష్మి తదితరులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# పరీక్ష ఫీజుకు రీయింబర్స్‌మెంట్‌ను ముడిపెట్టొద్దు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్





**మేడ్చల్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**సీఎంఆర్ సాంకేతిక కళాశాలలో పరీక్ష ఫీజు చెల్లింపుల విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ, విద్యార్థులు పూర్తి స్థాయిలో కళాశాల ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు అనుమతిస్తామని యాజమాన్యం చెబుతోందని విద్యార్థి పరిషత్ నాయకులు ఆరోపించారు.కూకట్పల్లి విభాగం కన్వీనర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి కళాశాలకు రావాల్సిన రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విద్యార్థులకు సంబంధం లేదని, పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన పరీక్ష ఫీజును వసూలు చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పూర్తి ఫీజు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు అనుమతిస్తామని యాజమాన్యం చెప్పడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అంతేకాకుండా కళాశాలకు సంబంధించిన ప్రత్యేక దరఖాస్తు ద్వారా మొత్తం ఫీజును చెల్లించేలా విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు.

ధర్నా నేపథ్యంలో కళాశాల యాజమాన్యం స్పందించింది. విద్యార్థులందరి నుంచి పరీక్ష ఫీజు స్వీకరిస్తామని, పరీక్ష ఫీజు చెల్లించేందుకు మరికొన్ని రోజుల పాటు గడువును పొడిగిస్తామని ప్రకటించింది. దీంతో విద్యార్థులు, విద్యార్థి పరిషత్ నాయకులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆశిష్, నగర కార్యదర్శులు హర్షిత్, వివేక్, కార్యకర్తలు వేణు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ కార్యాలయ పనులు పూర్తి చేయాలి

రికార్డుల భద్రతకు ఇబ్బందులు.. ఎంపీడీవోకు వినతిపత్రం



**బషీరాబాద్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామపంచాయతీకి నూతన కార్యాలయ భవనం నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తెలిపారు. కార్యాలయం లేకపోవడంతో గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులను భద్రపరచడం, పరిపాలనా కార్యకలాపాలు నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. నిలిచిపోయిన నూతన భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కోరుతూ సోమవారం బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సంపత్ కుమార్ కు సర్పంచ్ పి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాశీం పాషా, పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంలో ఎంపీడీవో మాట్లాడుతూ కార్యదర్శి తో గ్రామపంచాయతీ కి కావలసిన డాక్యుమెంట్స్ ఏవైతే ఉన్నాయో అట్టి డాక్యుమెంట్స్ తీసుకురావాలని కార్యదర్శి కి తెలిపారు పంచాయతీ కార్యాలయాన్ని పనులు కూడా వెంటనే చేద్దామని సర్పంచ్ ఉపసర్పంచ్ కు ఎంపీడీవో తెలిపారు.

# అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీపీ కృష్ణయ్యపై వేటు



**హైదరాబాద్ అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి )** పలు అవినీతి, అక్రమ ఆరోపణల నేపథ్యంలో ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు సమాచారం.కొంతకాలంగా కృష్ణయ్యపై అవినీతి, అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. గతంలో సస్పెన్షన్‌కు సంబంధించిన చర్యలు చేపట్టే సమయంలో ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందినట్లు తెలుస్తోంది.ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం తిరిగి విధుల్లో చేరిన కృష్ణయ్యను తాజాగా సస్పెండ్ చేసినట్లు సమాచారం. కృష్ణయ్యపై వచ్చిన ఆరోపణలు, సస్పెన్షన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక ఉత్తర్వులు వెలువడిన తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**షాబాద్ అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండలం పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నర్సింహులు అమ్మగారి దశదినకర్మ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, రవీందర్ నాయక్, పామేనా నర్సింలు,జాకీర్ భాయ్, సుధాకర్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కోడిచెర్ల తండాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన

కొడిచెర్ల తాండ సర్పంచ్ కోర్ర శాంతి విష్ణు నాయక్



**కొత్తూరు అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తండాలో సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ఆధ్వర్యంలో ాణఖీ ఫ్రెండ్స్ నుంచి 10 లక్షల అంచనా వ్యాయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కోడిచెర్ల తండా సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శాంతి రవి నాయక్,శాంతి శ్రీను నాయక్,కొత్తూరు మండల్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ జైపాల్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాము నాయక్,మాజీ వార్డ్ సభ్యులు దేవేందర్ నాయక్,మాజీ వార్డ్ సభ్యులు కమలమ్మ,గ్రామ కార్యదర్శి రాజు,మరియు నాయకులు దేవేందర్ నాయక్, మోహన్ నాయక్, భాస్కర్ నాయక్, కిషన్ నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్, బాబు నాయక్, మరియు తండా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ మేయర్



**కాప్రా జవహర్ నగర్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య బండి వర్షిని అనారోగ్య విషయం తెలుసుకొని 25వేల ఆర్థిక సాయం చేసిన కావ్య , ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షిని తొందరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తాండ్ర జలంధర్ ,బండకింది ప్రసాద్ గౌడ్ ,మహమ్మద్ ఖాసిం ,కాలనీవాసులు రమేష్ ,హరిబాబు ,అశోక్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణానికి భూమి కేటాయించాలి

తహసిల్దార్ అయ్యప్పకు వినతి అందజేత



**యాచారం, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** ఆలయ పునర్నిర్మాణం కోసం భూమి కేటాయించాలని వినతి ఇచ్చారు. మేడిపల్లిలోని పెరుమండ్ల ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ నిర్వాహకుల ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేశారు. మేడిపల్లి రెవెన్యూ పరిధిలోని భూసేకరణలో భాగంగా టిజిఐఐసి భూములు సేకరించిందని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. సేకరించిన భూమిలో అతి పురాతన దేవాలయమైన పెరుమల్లా ఆంజనేయ స్వామి దేవాలయం ఉందని అయితే దేవాలయాన్ని పునర్నిర్మించాలని ఇందుకోసం 5 గుంటల భూమిని కేటాయించాలని విన్నవించారు. ఆలయ పునర్నిర్మానం ఆధ్యాత్మిక భక్తి భావానికి ఉపయుక్తంగా ఉంటుందని కోరారు. స్పందించిన తహసిల్దార్ విషయాన్ని కలెక్టర్కు నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 57 గ్రాముల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అదుపులోకి తీసుకున్న పోలీసులు

మచాన్‌పల్లి శివారులో షాబాద్ పోలీసుల దాడి.. ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు



షాబాద్, అక్టోబర్ 5: ( ప్రజాజ్యోతి ) షాబాద్ మండలం మచాన్‌పల్లి గ్రామ శివారులో షాబాద్ పోలీసులు సోమవారం దాడి నిర్వహించి 57 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని, ఎన్‌డీపీఎస్ చట్టం–1985లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల వివరాల ప్రకారం.. సమాచారం మేరకు మచాన్‌పల్లి గ్రామ శివారులో తనిఖీలు చేపట్టగా షాని కుమన్ గోండ్ (21), బ్రిజేంద్ర విశ్వకర్మ (21), సంజు కుమార్ కశ్యప్ (17) పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి మొత్తం 57 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో అదుపులోకి తీసుకున్న వారు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారని, ప్రస్తుతం షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని చట్టపరమైన విధానాల ప్రకారం సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేశారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? దాని సరఫరాలో మరెవరైనా ప్రమేయం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. తదుపరి చట్ట రీత్యా చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.

# సర్వేను సమగ్రంగా రీ సర్వే చేయాలి

ఆర్డిఓకు వినతి అందజేసిన మొండిగౌరెల్లి రైతులు
సర్పంచ్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వినతి
తప్పుల సర్వేతో రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం



**యాచారం, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** భూసేకరణలో ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను సమగ్రంగా రి సర్వే చేయాలని రైతులంతా డిమాండ్ చేశారు మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామస్తులు పలువురు నాయకులు సర్పంచ్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో పారిశ్రామిక పార్కు కోసం ప్రభుత్వం సేకరిస్తామన్న భూ సేకరణలో భాగంగా సర్వే నెంబర్లు 19, 68, 127 ఉండగా వీటిలో 19, 68 సర్వే నెంబర్లలో సర్వే వివరాలన్నీ గ్రామపంచాయతీలో ఉంచారని ఆర్డీవోకు విన్నవించారు. అయితే సర్వేలో అత్యధికంగా రైతుల వివరాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయని వాటిపట్ల రైతులంతా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సర్వే తప్పులతో నిజమైన రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని 19, 28 సర్వే నెంబర్లలో రి సర్వే చేయాలని తద్వారా రైతులందరికీ న్యాయం చేయాలని వేడుకున్నారు. వినతి ఇచ్చిన వారిలో పలువురు రైతులు గ్రామస్తులు నాయకులు ఉన్నారు.

# షాబాద్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం... సర్పంచ్ గుండాల అశోక్



షాబాద్ అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి ) షాబాద్ మండల కేంద్రంలోని షాబాద్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ గుండాల అశోక్ మాట్లాడుతూ....అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీలర్ కరుణాకర్ రాజేందర్ శీను మల్లేష్ కిరణ్ లబ్ధిదారులు తదితరులు

# పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి

**నవంబర్ 6లోపు ఫారం-18 దాఖలు చేయాలి-- పరిగి తహాశీల్దార్ వెంకటేశ్వరి**

పరిగి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి): పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పరిగి తహాశీల్దార్ వెంకటేశ్వరి కోరారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో సెప్టెంబర్ 28న పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని పేర్కన్నారు. దీనికి సంబంధించిన వివరాలను అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లో ప్రదర్శించామని తెలిపారు. 2023 జనవరి 31 నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని అన్నారు.
ఓటరు నమోదుకు ఫారం-18ను పూర్తి చేసి, గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన డిగ్రీ సర్టిఫికెట్ ప్రతితో పాటు తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఓటరు నమోదుకు దరఖాస్తులను 2026 నవంబర్ 6లోపు అందజేయాలని సూచించారు.ఫారం-18 తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని, సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో పట్టభద్రుల ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు కూడా ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, పాత జాబితాను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన డిగ్రీ సర్టిఫికెట్ తప్పనిసరిగా జతచేయాలని తెలిపారు. డిప్లొమా అర్హత కలిగిన వారు డిగ్రీతో సమానమైన అర్హతను నిర్ధారించే ఈక్వివలెన్సీ సర్టిఫికెట్‌ను సంబంధిత విశ్వవిద్యాలయం నుంచి పొంది దరఖాస్తుకు జతచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని తహాశీల్దార్ వెంకటేశ్వరి విజ్ఞప్తి చేశారు.



## గర్గుల్‌లో బీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘం నాయకులు

**గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు**

**కామారెడ్డి :** గర్గుల్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు చిట్టపురం రవి, నిమ్మ బాబులు, మద్దెల రాజేందర్, నిమ్మ గంగాధర్, చిట్టపురం శేఖర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గంప గోవర్ధన్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. పార్టీలో చేరిన అంబేద్కర్ సంఘం నాయకులకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం బాలరాజ్, కొట్టూరి జగదీశ్వర్, ఉపసర్పంచ్ ప్రవీణ్, నిమ్మ శంకర్, యేసు స్వామి, మనోజ్, జీవన్, మల్లేష్, సాయిలు, చాంద్ పాషాతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నాగం గంగారం ఖరారు....

**నేడు ప్రమాణస్వీకారం**

**ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా దేవునిపల్లి గ్రామానికి చెందిన నాగం గంగారం, మాత్తమల్ సొసైటీ చైర్మన్ గా బి.జైపాల్ రెడ్డిని నియమిస్తూ ఉన్నతధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. నాగం గంగారం సాధారణ రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి, వ్యవసాయ నేపథ్యం కలిగిన వారని ఆయన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ తండ్రి కావడం గమనార్హం. ఈ సందర్భంగా నాగం గంగారం మాట్లాడుతూ....రైతుల సంక్షేమం కోసం, సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు ఉదయం ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని సొసైటీ సీఈఓ విశ్వనాథ్ తెలిపారు.దింతో నాగం గంగారాం బాధ్యతలు చేపట్టానున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో పార్టీలో చేరిక**

**గాంధారి :** ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో గాంధారి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో గాంధారి మండల మాజీ వీడీసీ అధ్యక్షుడు నాగులూర్ మల్లేష్, వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు జింగూరి సురేష్, వార్డు సభ్యుడు గంగి రవి, బెల్లాయి అశోక్, చేద్మల్ సాయిలు, బాలరాజుగారి శ్రీకాంత్, పెద్దబూరి రాములు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ , ఏఎంసీ చైర్మన్ పరమేష్ , గాంధారి పీఏసీఎస్ చైర్మన్ పెద్ద బురి సాయికుమార్ , మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ , ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో మూడు దరఖాస్తులు

**గాంధారి :** గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రేణుక చౌహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి మూడు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సేవాభావం అందరికీ ఆదర్శం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూ. గో :**ప్రధాని మోదీ సేవాభావం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ప్రజాసేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి మండలం రామవరంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకుని గత నెల 17 నుండి ఈ నెల 17 వరకు చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా సేవా జ్యోతి యాత్రను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన సేవ భావాన్ని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గొల్లు హేమతులసి, గిరడా గంగాభవాని,కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భుజం నుంచి ఛాతీలోకి వ్యాపించిన భారీ కణితి తొలగింపు

**ఎనిమిది గంటల పాటు శస్త్రచికిత్స విజయవంతం**

**కింగ్ కోఠి కామినేని వైద్యుల అరుదైన ఘనత**

**హైదరాబాద్ :** భుజం నుంచి మెడ, ఛాతీ లోపలి భాగం వరకు వ్యాపించిన ఓ భారీ 'క్లావిక్యులర్ ట్యూమర్'ను కింగ్‌కోఠి కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా తొలగించారు. కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జరీ (సిటీవిఎస్), సర్జికల్ ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలకు చెందిన నిపుణుల బృందం సుమారు 8 గంటల పాటు శ్రమించి 62 ఏళ్ల నాగయ్యకు ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను నిర్వహించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నాగయ్య శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముఖం వాపు వంటి సమస్యలతో సెప్టెంబర్ 9న ఆస్పత్రిలో చేరారు. వైద్య పరీక్షల్లో ఆయన కాలర్‌బోన్ (క్లావికిల్) లోపలి చివరి భాగం నుంచి ఏర్పడిన భారీ కణితి

## నూతన గ్రామపంచాయతీ భవననికి భూమి పూజ కార్యక్రమం.



**దౌల్తాబాద్ అక్టోబర్, 05(ప్రజాజ్యోతి):** మండలం లోని దౌల్తాబాద్ గ్రామం లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజచేసిన కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ తిరుపతి రెడ్డి కడ ఆఫీసర్ వెంకటరెడ్డి.ఈ కార్యక్రమంలో కడ ఆఫీసర్ వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా డిసిసి సభ్యులు జంగం వీరన్న,సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,ఉప సర్పంచ్ సావిత్రమ్మ ఆశప్ప,సర్పంచ్ ప్రమోద్ రావు,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కుర్మనీ దస్తప్ప,కాంగ్రెస్ నాయకులు నర్సింలు,మల్లేశం, వెంకట్రాములు, విష్ణు వర్ధన్ రెడ్డి,వివిధ గ్రామల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు,మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్,నాయకులు కార్యకర్తలు వార్డ్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కార్యకర్తల సమావేశం విజయవంతం

**కుల్కచర్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేర్ రాంరెడ్డి**

**చౌడాపూర్ మండల మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్**



**కుల్కచర్ల,చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి)** అక్టోబర్ 05 : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల లోని పీవీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి చౌడాపూర్ మండలంతో ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ రామదాస్ నాయక్,చౌడాపూర్ మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మెగ్యా నాయక్,చౌడాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాజు,చాకలపల్లి సర్పంచ్ చెన్నయ్య, పుర్సంపల్లి ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,వీరాపూర్ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ నర్సింలు,చంద్రకాంత్ రెడ్డి, చౌడాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణయ్య, ఉపసర్పంచ్ శివకుమార్,వార్డు సభ్యులు చిన్న ప్రభు,పెద్ద ప్రభు,ప్రభాకర్ పాల్గొన్నారు.అలాగే సీనియర్ నాయకులు మందిపల్లి వెంకట్,అన్న మొగులపల్లి మొగులయ్య,లింగం,చాకలి యాదయ్య,కటారి,శంకరయ్య,ఎరుకలి లక్ష్మయ్య,ఎరుకలి అంజయ్య,శావ రమేష్,పరిగి అశోక్,కవలి నవీన్,డీజే కుమార్,మారికల్ వార్డు సభ్యులు అంజి,మల్లేష్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని,ఓటర్లను చైతన్యపరుస్తూ ఎన్నికల విజయానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.వార్డు సభ్యులు,గ్రామస్థాయి నాయకులు,ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జర్నలిస్టు కోస్గి కుమార్ దంపతులకు సర్పంచ్ నాగరాజ్ సన్మానం

**సీనియర్ రిపోర్టర్ కోస్గి కుమార్ దంపతులకు ఘన సన్మానం**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 05:** ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తున్న చౌడాపూర్ మండల సీనియర్ రిపోర్టర్ కోస్గి కుమార్ దంపతులను వారి పెళ్లిరోజు సందర్భంగా ఘనంగా సన్మానించారు.మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు మరియు ఉప సర్పంచ్ మనీషా నవీన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించి,పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల మాజీ జడ్పీటీసీ రాందాస్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మదిపల్లి వెంకట్,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మేఘ్య నాయక్, చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య తదితరులు కోస్గి కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలే లక్ష్యంగా.ప్రజల గొంతుకగా జర్నలిజం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో,సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో కోస్గి కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వార్తల రూపంలో వెలుగులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు,ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తున్నారని కొనియాడారు.కోస్గి కుమార్ దంపతులు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో పెళ్లిరోజులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చాకల్‌పల్లి సర్పంచ్ పటేల్ చిన్నయ్య,చిన్న మేఘన తండా సర్పంచ్ కొట్టే నాయక్,పుర్సంపల్లి ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,కన్మన్ కాల్వ లింగం,పత్రికా మిత్రులు జోగు శ్రీనివాస్,విజయ్,పరిగి అశోక్,మందిపాల్ చందు గ్రామ వార్డు సభ్యులు,మహేష్,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడి కేంద్రాల ప్రారంభోత్సవం.







**దౌల్తాబాద్ అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని కౌడిడ్ గ్రామంలో 20 లక్షలతో మరియు ఊరగుంట తండాలో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు, ఊరగుంట తండా లో అన్నప్రసనా మరియు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించరు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి మెరుగైన విద్యను అందించాలని కోరారు, అదేవిధంగా గర్భిణీలకు మరియు బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు, ఊరగుంట తండా లో అంగన్వాడీ ఆధ్వర్యంలో చిరుధాన్యాల గురించి అధిక ప్రోటీన్ న్ ఐరన్ కలిగిన ఆహార గురించి 0-6 సంవత్సరాల పిల్లలు తీసుకునే ఆహారంతో మెదడు యొక్క అభివృద్ధి వేగం గురించి గర్భిణీ తీసుకునే ఆహారం బిడ్డ యొక్క శారీరక మానసిక ఆరోగ్యం పై ఎలాంటి ప్రభావం చూపుతుందని అనే విషయాలను అంగన్వాడి సూపర్వైజర్ మంజుల మరియు అంగన్వాడీ సిబ్బంది తల్లులకు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కడ ఆఫీసర్ వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా డిసిసి సభ్యులు జంగం వీరన్న,సర్పంచ్ రెడ్యానాయక్ ,సర్పంచ్ ప్రమోద్ రావు,సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,సర్పంచ్ రోజ రమేష్,సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ సరోజ నరేందర్,సర్పంచ్ విజయ లక్ష్మి అనంత్ రెడ్డి,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కుర్మనీ దస్తప్ప,కాంగ్రెస్ నాయకులు నర్సింలు,మల్లేశం,వివిధ గ్రామల సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పంచాయతీ సెక్రెటరీలు అంగన్వాడి సూపర్వైజర్ మంజుల అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు,

## ఎందుకింత తొందర..!

**దేవుడి స్థలములో రాజ్యమేలుతున్న రాజకీయం**

**పోట్లీ మహారాజ్ దేవాలయం దుకాణ సముదాయాల నిర్మాణంలో దోపిడి.!**



**తాండూర్ అక్టోబర్ ప్రజా జ్యోతి 5 :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ పోట్లి మహారాజ్ దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న దుకాణ సముదాయాల నిర్మాణంలో కోట్ల రూపాయల దోపిడీ జరుగుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. దేవాలయం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా ఎంతో కాలం పాటు ఆదాయాన్ని ఇచ్చేవిధంగా దుకాణ సముదాయాలు నిర్మిస్తున్న నిర్వాహకులు మాత్రం అనుకున్న సమయం కంటే ముందుగానే ప్రారంభించి వ్యాపారులకు అప్పగించాలనే తొందరపాటు నిర్ణయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయం పాలకమండలి పదవీకాలం ముగిసినప్పటికీ దుకాణ సముదాయాల నిర్మాణం పేరుతో పాలకమండలి పదవి కాలాన్ని పొడిగిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. పట్టణ నడిబొడ్డులో ఉన్న విలువైన స్థలంలో నిర్మిస్తున్న దుకాణా సముదాయాల నిర్మాణానికి కావాల్సిన నిధులు సమకూర్చడం కోసం వ్యాపారస్తుల వద్ద నుండి సుమారు రూ 8 లక్షల వరకు వసూలు చేసిన నిర్మాణదారులు మరో లక్ష రూపాయలు అదనంగా కావాలంటు ఓ రాజకీయ నాయకుడి ద్వారా వత్తిడి చేస్తున్నట్లు సమాచారం ఉంది. సుమారు 46 కు పైగా దుకాణ సముదాయాలను నిర్మిస్తున్న కూడ కనీసం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు లోబడి టెండర్ల ప్రక్రియ ద్వారా దుకాణాలను వేలంపాట నిర్వహించి వ్యాపారులకు అప్పజెప్పల్సి ఉంది. కానీ ఇవేవీ చూడకుండా డబ్బున్నోడిదే రాజ్యం అన్నట్లు ముందుగానే డబ్బులు వసూలు చేసి రాజకీయ ప్రోత్భలంతో దేవుడి స్థలములో దుకాణ సముదాయాలు నిర్మిస్తున్నారు. ఇవన్నీ జరుగుతున్నా కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూడా వ్యవహరించడం లేదు.

## మంతన్ గౌడ్ తాండ రవిని పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ తాండకు చెందిన సర్పంచ్ కుమారుడు రవి అనారోగ్యంతో గచ్చిబౌలిలో కిమ్స్ ఏఆర్ఈటిఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవిని సోమవారం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని మోరుగైన వైద్య అందించాలని వైద్యులకు సూచించారు అధైర్య పడొద్దు నేనున్నానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దన్సింగ్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.